నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 27-9-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 47 పేజీలు:6 వెల: రూ.1/-

ఎమ్మెల్యే జోగు రామన్నను పరామర్శించిన మంత్రి కేటీఆర్

ఆదిలాబాద్, సెప్టెంబర్ 26: మాతృవియోగంతో బాధలో ఉన్న ఎమ్మెల్యే జోగు రామన్నను మంత్రి కే.తారకరామారావు పరామర్శించారు. దీపాయిగూడలోని జోగు రామన్న నివాసానికి వెళ్లిన మంత్రి కేటీఆర్.. జోగు భోజమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంత్రి కేటీఆర్‌తోపాటు మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి ఉన్నారు.

అనంతరం మంత్రులు రోడ్డు మార్గం ద్వారా 11.30 గంటలకు ఆదిలాబాద్ పట్టణానికి చేరుకుంటారు. బీడీఎన్‌టీ ల్యాబ్స్, ఎన్‌టీటీ డాటా బిజినెస్ సొల్యూషన్స్ ఐటీ టవర్స్ ఉద్యోగులతో సమావేశమవుతారు. మధ్యాహ్నం 12.30 గంటలకు ఆదిలాబాద్ నుంచి బయలుదేరి ఒంటి గంటకు నిర్మల్ జిల్లా బాసర చేరుకుంటారు. ట్రిపుల్ ఐటీ విద్యార్థులతో భేటీ అనంతరం వారితో కలిసి భోజనం చేస్తారు. 3 గంటలకు హైదరాబాద్ బయలుదేరుతారు.

బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులందరికీ ల్యాప్‌టాప్‌లు : మంత్రి కేటీఆర్

నిర్మల్, సెప్టెంబర్ 26: బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల పట్ల రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ వరాల వర్షం కురిపించారు. ట్రిపుల్ ఐటీ విద్యార్థులందరికీ నవంబర్ నెలలో ల్యాప్‌టాప్‌లు అందజేస్తామని తెలిపారు. క్యాంఎస్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. ట్రిపుల్ ఐటీని సందర్శించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో విద్యార్థులను ఉద్దేశించి కేటీఆర్ ప్రసంగించారు.

మళ్లీ నవంబర్‌లో విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు ఇవ్వడానికి వస్తాను. అప్పటివరకు ఆడిటోరియంను మరింత అభివృద్ధి చేయాలి. కొత్త మౌలిక వసతులు కల్పించే బాధ్యత నేను తీసుకుంటానని చెప్పారు. బాసర ట్రిపుల్ ఐటీలో డిజిటల్ ఇన్నోవేషన్ ల్యాబ్ ఏర్పాటు చేస్తాము. పిల్లలను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తాము. క్యాంపస్‌లో మినీ టీ హబ్ ఏర్పాటు చేస్తాము. విద్యార్థులు తయారుచేసిన ఉత్పత్తులతో ప్రతీ సంవత్సరం వారం రోజులు ఇన్నోవేషన్ వారోత్సవాలు జరగాలి. అమెరికాలోని ఓఎమ్ లాగా బాసర ట్రిపుల్ ఐటీ మారాలి. ఓఎమ్ ల్యాబ్ నుంచి వచ్చిన కంపెనీలు అంతర్జాతీయ ఖ్యాతి పొందాయి. పరిశోధనలే నవీన ఆవిష్కరణలకు ఊతం ఇస్తాయి. ఆవిష్కరణల నుంచి కంపెనీలు పుడతాయి. ఆ కంపెనీల నుంచి ఉద్యోగాలు, సంపద పుడతాయి. బాసర ట్రిపుల్ ఐటీలో ఇన్నోవేషన్ ల్యాబ్ -మిని టీ హబ్ ఐటీ, విద్యాశాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటు చేస్తాము. అందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులు అడిగిన ప్రతీ విజ్ఞప్తిని అంగీకరించడని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారని కేటీఆర్ తెలిపారు. మీరందరూ వెళ్లి భరోసా ఇచ్చిరండని కేసీఆర్ చెప్పినట్లు కేటీఆర్ పేర్కొనారు. రూ. 3 కోట్లతో మిని స్టేడియం ఏర్పాటు చేస్తాము. ఆరు నుంచి ఎనిమిది నెలల లోపు అది పూర్తవుతుంది. 1000 కంప్యూటర్‌లతో ఆధునిక డిజిటల్ ల్యాబ్ ఏర్పాటుచేస్తాము. 50 అదనపు మోడర్న్ క్లాస్ రూంలు, మోడ్రన్ ఫర్నీచర్‌తో ఏర్పాటు చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు.

మీ యూనివర్సిటీని మీరే బాగా చూసుకోవాలని చెప్పి తన జపాన్ అనుభవాన్ని కేటీఆర్ విద్యార్థులతో పంచుకున్నారు. అక్కడ శుభ్రతకు ఇచ్చే ప్రాముఖ్యతను వివరించారు. క్యాంపస్ మేయింటనెన్స్ అనేది సమష్టి బాధ్యత. బాసర ట్రిపుల్ ఐటీ స్టూడెంట్ గవర్నింగ్ కౌన్సిల్ ఈ విషయంలో బాధ్యత తీసుకోవాలి. నెలకొక్కసారైనా శ్రమదానం చేపట్టండని కేటీఆర్ పిలుపునిచ్చారు.

మీ ఉద్యమం నాకు చాలా నచ్చింది..

బాసర ట్రిపుల్ ఐటీలో నెలకొన్న డిమాండ్లను పరిష్కరించాలని మీరు చేసిన ఉద్యమం తనకెంతో నచ్చిందని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ అన్నారు. ఇవాళ బాసర ట్రిపుల్ ఐటీని సందర్శించిన సందర్భంగా కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు.

మీ సమస్యలపై ఆందోళన చేస్తున్నప్పుడు ప్రతీ రోజు పేపర్లు, టీవీల్లో చూశాను. రాజకీయాలకు అతీతంగా స్టూడెంట్ గవర్నెన్స్ కౌన్సిల్ సహకారంతో మీ సమస్యలను మీరు పరిష్కరించుకున్నారు. మీరు ఎంచుకున్న పద్ధతి నాకు నచ్చింది. గాంధీ సత్యాగ్రహ పద్ధతిలో శాంతియుతంగా, వాసలో కూడా బయట కూర్చోని కొట్లాడిన పద్ధతి నాకు చాలా నచ్చింది. చాలా గొప్పగా వారం రోజులు మంచి స్ఫూర్తితో పోరాడారు. కేవలం సమస్యల కోసం ఆందోళన చేసిన మీరు అందులో రాజకీయ పార్టీలకు తావు ఇవ్వకపోవడం నచ్చింది. సర్కార్ దృష్టిని ఆకర్షించడానికే ఆందోళన చేస్తున్నామని చెప్పారు. అందుకు అభినందనలు చెబుతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.

కొత్త పార్టీ పేరు ప్రకటించిన గులాం నబీ ఆజాద్

శ్రీనగర్ , సెప్టెంబర్ 26: కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన సీనియర్ నేత గులాం నబీ ఆజాద్ జమ్ము కశ్మీర్‌లో డెమొక్రటిక్ ఆజాద్ పార్టీ పేరుతో సోమవారం నూతన పార్టీని ప్రకటించారు. కాంగ్రెస్‌తో తెగదెంపులు చేసుకున్న తర్వాత పలువురు నేతలు, పార్టీలతో సంప్రదింపులు జరిపిన మీదట నెలరోజుల తర్వాత ఆజాద్ కొత్త పార్టీతో ప్రజల ముందుకొచ్చారు. తమ పార్టీ స్వతంత్ర ఆలోచనలు, సిద్ధాంతాలతో ప్రజాస్వామిక పునాదులపై వేళ్లూనుకుంటుందని చెప్పారు.

తమ పార్టీ పేరు కోసం 1500 పేర్లను పలువురు సూచించారని, ప్రజాస్వామిక, శాంతియుత, స్వతంత్రతలను ప్రతిబింబించే పేరు పెట్టాలని తాము కసరత్తు సాగించామని విలేకరులతో మాట్లాడుతూ ఆజాద్ వెల్లడించారు. పార్టీ పేరును వెల్లడించే ముందు ఆదివారం ఆయన పార్టీ నేతలు, కార్యకర్తలతో సుదీర్ఘ మంతనాలు జరిపారు. తమ పార్టీ మతం, కులం ఆధారంగా రాజకీయాలు చేయదని చెప్పుకొచ్చారు. ఇక పార్టీ పేరుతో పాటు జెండాను కూడా ఆజాద్ వెల్లడించారు. పార్టీ జెండాగా మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు.

మూడు రంగులు నిలువుగా ఉన్న ఆ జెండాలో నీలం, తెలుపు, పసుపు రంగులతో డిజైన్ చేశారు. పసుపు రంగు నూతనత్వానికి, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని, తెలుపు శాంతికి చిహ్నమని, నీలం స్వేచ్ఛకు.. సముద్రంలోని లోతుకు.. అనంతమైన ఆకాశ వర్ణానికి చిహ్నమని గులాం నబీ ఆజాద్ వివరించారు. గాంధీ సిద్ధాంతాలకు అనుగుణంగా తమ పార్టీ పనిచేస్తుందని స్పష్టం చేశారు. జమ్ము కశ్మీర్‌కు పూర్తిస్థాయి రాష్ట్ర హోదా సాధనపై దృష్టిసారించేందుకు సొంత రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తామని గతంలో జమ్ములో జరిగిన బహిరంగ సభలో ఆజాద్ పేర్కొన్నారు.

ధరణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

ఖమ్మం, సెప్టెంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): ప్రభుత్వ ఉత్తర్వులు 59 అమలుకు చేపడుతున్న సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లతో 59 జీవో అమలు, ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారులు ప్రభుత్వ ఉత్తర్వులపై పూర్తి అవగాహన కల్గివుండాలన్నారు. ఉత్తర్వులలోని మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రజలు లబ్ది పొందేలా చూడాలన్నారు. ధరణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మిస్సింగ్ సర్వే నెంబర్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు. దరఖాస్తుదారులకు ఏ మాడ్యూల్ లో దరఖాస్తు చేయాలో సూచించాలన్నారు. వినతుల రిజిస్టర్ నిర్వహించాలని, నమోదులు చేసి, వాటి పరిస్థితి విషయమై ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, ప్రతివారం వినతుల రిజిస్టర్ పై సమీక్ష చేయాలని అన్నారు. అన్ని మాడ్యూల్స్ లోని పెండింగ్ దరఖాస్తులపై చర్యలు చేపట్టి, వారంలోగా పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ రాము, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చరిత్రలో నేటినిజం



(సెప్టెంబర్ 27 నటి గరికపాటి వరలక్ష్మి పుట్టినరోజు...)

-రాధశ్రీ

సెల్:9494481210

ఉద్యమాలకు స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ : మంత్రి గంగుల

హైదరాబాద్, సెప్టెంబర్ 26: తెలంగాణ పోరాటాలకు స్ఫూర్తి ప్రధాత వీరనారి చాకలి ఐలమ్మ. భూస్వా ములను ఎదిరించి పంటను దక్కించుకున్న పోరాటయోధురాలు ఐలమ్మని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.

సోమవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ..ఐలమ్మ స్ఫూర్తితోనే సీఎం కేసీఆర్ తెలంగాణ పోరాటం సాగించారన్నారు.నాటి పాలకుల నిర్లక్ష్యం వల్ల వెనుకకునెట్టేయబడ్డ బలహీనవర్గాలకు సీఎం కేసీఆర్ పాలనలో అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తున్నారన్నారు. సబ్బండ వర్ణాల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు మనమంతా అండగా ఉండాలన్నారు.కార్యక్రమంలో మంత్రి తలసాని,బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య,బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, ఐలమ్మ జయంతి వేడుకల కమిటీ చైర్మన్ అక్క రాజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ల్యాండింగ్ సమయంలో రన్‌వే దాటిపోయిన విమానం.. చెరువులో మునిగిపోయేదే!

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26: ఎయిర్‌పోర్టులో ల్యాండవ్వాల్సిన విమానం.. ఆ పక్కనే ఉన్న చెరువులో మునిగినంత పనిచేసింది. ఈ ఘటన ఫ్రాన్స్‌లోని మోంటెపెల్లీర్‌లో వెలుగు చూసింది. దక్షిణ పారిస్‌లోని చార్లెస్ డీ గాలే ఎయిర్‌పోర్టు నుంచి మోంటెపెల్లీర్ వచ్చిన ఒక బోయింగ్ విమానం.. ల్యాండింగ్ సమయంలో రన్‌వే దాటి పోయింది. తెల్లారుజామున 3 గంటలకు విమానాశ్రయం చేరుకున్న ఈ ఎయిర్‌క్రాఫ్ట్ ల్యాండవ్వాల్సిన రన్‌వేపై దిగింది. అయితే రన్‌వే చివరి వరకూ వెళ్లినా ఆగలేదు.

ఈ క్రమంలో రన్‌వే ఆవల ఉన్న ఒక చెరువులో మునిగినంత పని చేసింది. చివరకు విమానం ముందుభాగం, ఒక స్టార్‌బోర్డ్ ఇంజిన్ మాత్రమే నీళ్లలో మునిగాయి. స్టార్‌బోర్డ్ వైపు ఒక ఫార్వర్డ్ డోర్ కూడా తెరుచుకుంది. అక్కడి నుంచే పైలట్లు తప్పించుకున్నారని నిపుణులు భావిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన ఫొటోలను ఫ్రెంచ్ ఎయిర్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేటింగ్ సంస్థ సోషల్ మీడియాలో పంచుకుంది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని అధికారులు తెలిపారు.

బీజేపీ అధ్యక్ష పదవికి ఎన్నికలు లేనట్టే : లోక్‌సభ ఎన్నికల వరకూ కొనసాగనున్న జేపీ నడ్డా!

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26: 2024 సార్వత్రిక ఎన్నికల వరకూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డానే పార్టీ చీఫ్‌గా కొనసాగిచాలని కమలనాథులు భావిస్తున్నారు. నడ్డా వారసుడి కోసం ఎన్నికలు నిర్వహించేందుకు కాషాయ పార్టీ సుముఖంగా లేదని ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

పార్టీ అధ్యక్షుడిగా జేపీ నడ్డా మూడేండ్ల పదవీకాలం 2023 జనవరితో ముగియనుంది. 2019 జులైలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన నడ్డా ఆపై 2020 జనవరి 20న పూర్తికాల అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. బీజేపీ రాజ్యాంగం ప్రకారం పార్టీ అధ్యక్షుడు మూడేండ్ల చొప్పున వరుసగా రెండుసార్లు ఎన్నిక కావచ్చు.

రాష్ట్ర శాఖల్లో కనీసం సగం శాఖల ఎన్నికలు పూర్తయిన తర్వాత జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ చేపట్టవచ్చు. ఇక ఏడాది చివర గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు 2023లో పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఉండటం, 2024లో లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో నడ్డాను పార్టీ చీఫ్‌గా కొనసాగించాలని మోదీ, షాలు నిర్ణయించినట్టు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలిసిన బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్

హైదరాబాద్, సెప్టెంబర్ 26: బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను హైదరాబాద్‌లోని కవిత నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా గారెత్ విన్ ఓవెన్ కు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్సీ కవిత.. పలు అంశాలను చర్చించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధితో పాటు పలు అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు ఎమ్మెల్సీ కవిత తెలిపారు.

వృద్ధురాలిని తొండంతో ఈడ్చికెళ్లి తొక్కి చంపిన ఏనుగు

జాష్‌పూర్, సెప్టెంబర్ 26: ఇంట్లోంచి అడుగు బయటపెట్టడమే ఆ వృద్ధురాలి పాలిట శాపమైంది. గడప దాటగానే కండ్ల ముందు కొండంత గజరాజు కనిపించడంతో ఆమె నిశ్చేష్టురాలై నిలబడింది. దాంతో ఏనుగు వెంటనే ఆమెను తొండంతో పట్టుకుని రోడ్డుపై కొంతదూరం ఈడ్చుకెళ్లింది. అనంతరం నేలకు కొట్టి కాళ్లతో తొక్కి చంపింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం జాష్‌పూర్ జిల్లాలోని ఓ గ్రామంలో ఇవాళ ఉదయం ఈ ఘోర ఘటన జరిగింది.

తక్పారా ఫారెస్ట్ రేంజ్‌లోని ఓ గ్రామానికి చెందిన ప్యారీ తోపో అనే వృద్ధురాలు సోమవారం ఉదయం ఇంటి నుంచి బయటికి రాగానే ఎదురుగా భారీగా ఏనుగు కనిపించింది. దాంతో ఒక్కసారిగా షాక్‌కు గురైన ఆమె తేరుకునే లోపే ఏనుగు ఘోరానికి పాల్పడింది. ఘటనపై సమాచారం అందుకున్న అటవీ సిబ్బంది, పోలీసులు అక్కడి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు.

అధికారులు తక్షణ సాయం కింద వృద్ధురాలి కుటుంబానికి రూ.25 వేలు అందజేశారు. సంబంధిత ఫార్మాలిటీస్ అన్నీ పూర్తిచేసిన తర్వాత మిగతా రూ.5.75 లక్షల నష్టపరిహారం కూడా అందజేస్తామని చెప్పారు. ఇటీవల 14 ఏనుగులున్న మంద దారితప్పి జనావాసాల్లోకి వచ్చిందని, ఈ విషయాన్ని అన్ని గ్రామాలకు తెలిపి అప్రమత్తం చేశామని అధికారులు వెల్లడించారు.

కాగా, ఇటీవల గ్రామాలపై ఏనుగుల దాడులు పెరిగిపోయాయని స్థానికులు ఆందోళన వ్యక్తంచేశారు. ఒడిశా, జార్ఖండ్ రాష్ట్రాల అటవీ ప్రాంతాల నుంచి ఏనుగులు తమ గ్రామాల్లోకి చొరబడుతున్నాయన్నారు. ముఖ్యంగా సుర్గుజా, రాయ్‌గఢ్, కోర్బా, సూరజ్‌పూర్, గరియాబంద్, బలరాంపూర్ జిల్లాల్లో ఏనుగుల దాడులు జరుగుతున్నాయని తెలిపారు.

అక్టోబర్ 2 న గాంధీజీ విగ్రహావిష్కరణ : మంత్రి తలసాని

హైదరాబాద్, సెప్టెంబర్ 26: అక్టోబర్ 2 న సికింద్రాబాద్‌లోని గాంధీ హాస్పిటల్ ముందు ఏర్పాటు చేస్తున్న గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. సోమవారం మున్సిపల్ పరిపాలన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ తో కలిసి ఎంజీ రోడ్ లోని గాంధీ విగ్రహం, బన్సీలాల్ పేటలోని మెట్ల బావి వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. గాంధీ హాస్పిటల్ ముందు 16 అడుగుల ధ్యానంలో ఉన్న గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ఆ పరిసరాలను ఎంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఇందుకోసం 2 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నట్లు వివరించారు.

అదేవిధంగా ఎంతో చరిత్ర కలిగిన ఎంజీ రోడ్ లోని గాంధీ విగ్రహం వద్ద కూడా అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, పనులు ముగింపు దశకు చేరుకున్నాయని చెప్పారు. ఈ రెండు విగ్రహాలను కూడా అక్టోబర్ 2 వ తేదీన ప్రారంభిస్తామన్నారు.

కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత, మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,డీసీ ముకుందరెడ్డి, ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ జీఎం రమణారెడ్డి, కల్పన పాల్గొన్నారు.

హైదరాబాద్ నగరంలో భారీ వర్షం

హైదరాబాద్, సెప్టెంబర్ 26: రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండలు దంచికొట్టాయి. దీంతో నగర ప్రజలు తీవ్ర ఉక్కపోతకు గురయ్యారు. సాయంత్రం 5:30 గంటల సమయంలో నగర వ్యాప్తంగా వర్షం కురియడంతో ప్రజలు ఉక్కపోత నుంచి ఉపశమనం పొందారు. పలు ప్రాంతాల్లో వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోవడంతో, వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.

పంజాగుట్ట, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, లక్డీకాపూల్, లంగర్ హౌస్, కార్వాన్, రాజేంద్ర నగర్, అత్తాపూర్, మణికొండ, మెహిదీపట్నం, శంషాబాద్, గండీపేట్, కిస్మత్‌పూర్, నార్సింగి, కాటేదాన్, సోమాజిగూడ, ట్యాంక్‌బండ్, అమీర్‌పేట, నాంపల్లి, తార్నాక, సికింద్రాబాద్, అల్వాల్, బేగంపేట్, ప్యాట్నీ, ప్యారడైజ్, రాంనగర్, ఎల్బీనగర్, ముషీరాబాద్, కోఠి, చాదర్‌ఘాట్ ఏరియాల్లో భారీ వర్షం కురుస్తోంది.

ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ 4 వరదగేట్ల ఎత్తివేత

నిజామాబాద్, సెప్టెంబర్ 26: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుంచి వరద ఉధృతి క్రమంగా పెరుగుతుండడంతో ఉన్నతాధికారుల ఆదేశానుసారం 4గేట్లను ఎత్తి దిగువ గోదావరిలోకి 12,500 క్యూసెక్కుల మిగులు జలాలను విడుదల చేసినట్లు ఏఈఈ అక్తర్ తెలిపారు.

ఎగువ ప్రాంతాల నుంచి ప్రస్తుతం ప్రాజెక్టులోకి 21,400 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుందన్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం1091.00 అడుగులు (90.313 టీఎంసీలు) కాగా సోమవారం సాయంత్రానికి ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టంతో నిండుకుండలా ఉందని ఏఈఈ తెలిపారు.

షాద్‌నగర్‌లో విషాదం.. నీటిగుంటలో పడి ముగ్గురు చిన్నారులు మృతి

రంగారెడ్డి, సెప్టెంబర్ 26: జిల్లాలోని షాద్‌నగం మున్సిపాలిటీ పరిధిలో విషాదం చోటుచేసుకున్నది. మున్సిపాలిటీలోని సోలిపూర్‌లో ఉన్న ఓ నీటిగుంటలో పడి ముగ్గురు చిన్నారులు మృతిచెందారు. గ్రామానికి చెందిన అక్షిత్ గౌడ్, ఫరీద్, పర్వీన్.. చేపలు పట్టడానికి నీటిగుంటలోకి దిగారు. అది లోతు ఎక్కువగా ఉండటంతో ముగ్గురు అందులో మునిగి చనిపోయారు. గుర్తించిన స్థానికులు వారి మృతదేహాలను బయటకు తీశారు. వారంతా పదేండ్లలోపు వారేనని చెప్పారు. అప్పటివరకు కళ్లముందున్న చిన్నారులు విగజీవులుగా మారడంతో వారి తల్లదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పర్యాటకం ఊపుతో ఆర్థికాభివృద్ధి

(27 సెప్టెంబర్ 'ప్రపంచ పర్యాటక దినం' సందర్భంగా)

ప్రపంచ పర్యాటక రంగానికి ఊతం ఇవ్వడానికి 27 సెప్టెంబర్ 1970న తీసుకున్న తీర్మానం ప్రకారం అంతర్జాతీయ టూరిజం సమాజం 'ఐరాస వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్, యుయన్‌డబ్ల్యూటిఓ'ను ఏర్పాటు చేసి చట్టబద్ధత కల్పించడంతో ప్రతి ఏట 27 సెప్టెంబర్‌న ప్రపంచ దేశాలు 'ప్రపంచ పర్యాటక దినం (వరల్డ్ టూరిజం డే)' పాటించుట 1980 నుంచి ఆనవాయితీగా మారింది. పర్యాటకంతో ప్రపంచ దేశాల, ప్రాంతాల ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ, సామాజిక, ఉద్యోగ ఉపాధుల విలువలు ప్రభావితం అవుతాయనే అవగాహనను కల్పించేందుకు 'ప్రపంచ పర్యాటక దినం' వేదికలను వినియోగిస్తారు. 1997 నుంచి 'వరల్డ్ టూరిజం డే' వేడుకలను ఒక్కోదేశంలో నిర్వహిస్తూ, టూరిజం అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి 10 మంది ఉద్యోగుల్లో ఒక్కరు పర్యాటకరంగానికి సంబంధించిన ఉద్యోగాల్లోనే ఉన్నారని అంచనా.

కరోనా అనంతర పర్యాటకం:

సృజనశీల వినూత్న భావనలు, డిజిటల్ విప్లవ ఫలాలతో టూరిజం పరిశ్రమ రూపు రేఖలు ఆసాంతం మారిపోయాయి. కోవిడ్-19 విపత్తుతో అభివృద్ధి చెందిన, చెందుతున్న ప్రపంచ దేశాల సామాజిక, ఆర్థికరంగాలు కుదేలై చితికి పోయాయి. కరోనా విపత్తు వల్ల ప్రపంచ టూరిజం 4 ట్రిలియన్లు నష్టపోయిందని అంచనా వేశారు. పర్యాటక పరిశ్రమలోని మిలియన్ల ఉద్యోగాలను కరోనా మింగేసింది. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలు కరోనా కోరల్లో చిక్కి విలవిలలాడడం నిస్సహాయంగా చూస్తూ ఉండిపోయారు. మూసిపోయిన పర్యాటకరంగ తలుపుల్ని తెరిసి తిరిగి పూర్వ స్థితికి రావడానికి కృషి ప్రారంభమైన సంధికాలంలో ఉన్నాం. ఈ ఏడాది ప్రపంచ పర్యాటక దినం-2022 నినాదంగా "రీథింకింగ్ టూరిజమ్" అనే నినాదం తీసుకొని అవగాహన కల్పిస్తున్నారు. 'ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030'లో ప్రముఖమైన పేదరిక నిర్మూలన, ఆకలిని అంతం చేయడం, లింగ సమానత్వం, ఆర్థిక ప్రగతి లాంటివి సాధించడానికి పర్యాటకరంగం కూడా ఎంతగానో దోహదపడుతుందని గమనించాలి. కరోనా పూర్వ పర్యాటక స్థితి రావడానికి మరికొంత సమయం తీసుకొంటుందని, 2020-21 కరోనా అకాలంలో ప్రపంచ పర్యాటకం 60-80 శాతానికి పడిపోయిందని, కనీసం 100-120 మిలియన్ల ప్రత్యక్ష ఉద్యోగాలు ప్రమాదంలో పడ్డాయని తెలిసిందే. ఆయా దేశాల్లో దేశీయ పర్యాటకాలు ప్రారంభమైతేనే అంతర్జాతీయ టూరిజం మె?గ్గలు తొడుగుతుంది.

పర్యాటక పరిశ్రమతో ఆర్థికాభివృద్ధి:

ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగంగా పర్యాటకానికి పేరుంది. గత కొన్ని ఏండ్లుగా ప్రపంచ పర్యాటకం అనేక రేట్లు పెరగడం, ఆధునిక హంగులు తొడగడం చూశాం. 1950లో అంతర్జాతీయ పర్యాటకులు 5 మిలియన్లు (2 బిలియన్ల డాలర్ల రెవెన్యూ) నమోదు కాగా, 2019లో 1.3 బిలియన్ల (1,260 ట్రిలియన్ డాలర్ల రెవెన్యూ) వరకు పెరగడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. గ్లోబల్ డిజిపీలో పర్యాటక పరిశ్రమ 10 శాతంగా ఉందని అంటున్నారు. ప్రతి ఏట ప్రపంచ పర్యాటకాభివృద్ధి 3 శాతం పెరగాలని లక్ష్యం చేసుకున్నారు. పర్యాటక పరిశ్రమ ఊపులో ఉన్న భారత్‌లో దేశ జిడిపీలో 9.2 శాతంగా ఉంటూ అతి వేగంగా విస్తరిస్తోంది. దేశ పర్యాటక పరిశ్రమలో 43 మిలియన్ల ఉద్యోగులు పని చేస్తూ, ప్రతి ఏట 10 మిలియన్లకు పైగా విదేశీ పర్యాటకులతో దినదినాభివృద్ధి చెందుతోంది. దేశవ్యాప్తంగా ఉత్తర భారతం నుంచి దక్షిణం వరకు వెలసిన విలక్షణ జన జాతులు, విభిన్న సంస్కృతులు, వారసత్వ సంపదలు, ప్రకృతి పరిచిన అందాల విందులు, పుణ్య తీర్థయాత్రలు, అద్భుత కట్టడాల రమణీయతలు, పర్యాటకంతో ప్రపంచ శాంతి, సోదర భావం, సాంస్కృతిక వినిమయం, పరమత సహనం లాంటి ముఖ్య అంశాలు సిద్ధిస్తాయి.

దేశీయ పర్యాటకం:

ఇండియాలోని కేరళ, ఉత్తరాఖండ్, హిమాచల్ లాంటి రాష్ట్రాలు పర్యాటకం మీదనే అధికంగా ఆధారపడి ఉన్నాయి. అంతర్జాతీయ విమానాయాన రంగంతో మె?దలు అతి చిన్న గ్రామీణ బడుగు కుటుంబాల వరకు అందరినీ అక్కున చేర్చుకొని పర్యాటకులకు ఆహ్లాదాన్ని, స్థానికులను ఉపాధులను ప్రసాదిస్తున్న పర్యాటక పరిశ్రమ మళ్ళీ తేరుకొని, పుంజుకొని మిలియన్ల కుటుంబాల్లో నవ్వుల పువ్వులు పూయించాలని కోరుకుందాం.ప్రతి ఒక్కరం జీవితంలో తరుచుగా పర్యాటక ప్రణాళికలు వేసుకొని, పర్యాటకుడిగా ఆనందానుభూతులు పొందుతూ, పలువురికి ఉద్యోగ ఉపాధుల కల్పనలో పరోక్షంగా దోహదపడదాం. విశ్వ రహస్యాలు, దర్శనీయ స్థలాలు, ప్రకృతి అందాలు తెలుసుకునేందుకు ప్రయాణాలకు సిద్ధం అవుదాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

'స్వచ్ఛ్ టాయ్‌కాథాన్'ను ప్రారంభించనున్న ఎంఓహెచ్‌యుఏ.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26: భారతదేశాన్ని గ్లోబల్ టాయ్ హబ్‌గా స్థాపించే లక్ష్యంతో సాంప్రదాయ హస్తకళలు, చేతితో తయారు చేసిన బొమ్మలతో పాటు భారతీయ బొమ్మల పరిశ్రమను ప్రోత్సహించే లక్ష్యంతో నేషనల్ యాక్షన్ ప్లాన్ (ఎన్ఏపిటి) 2020 ప్రవేశపెట్టబడింది. పరిశ్రమల ప్రోత్సాహం మరియు అంతర్గత వాణిజ్య విభాగం (డిపిఐఐటీ) కేంద్ర ప్రభుత్వంలోని 14 మంత్రిత్వ శాఖలతో పాటు ప్రస్తుతం ఎన్ఏపిటి పలు అంశాలను అమలు చేస్తోంది.

భారతదేశం ప్రపంచంలో రెండవ అతిపెద్ద జనాభా కలిగిన దేశమే కాకుండా.. మొత్తం జనాభాలో సగం మంది 25 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న యువ జనాభాను కూడా కలిగి ఉంది. అలాగే బలమైన ఆర్థిక వృద్ధి, పెరుగుతున్న పునర్వినియోగపరచదగిన ఆదాయాలు మరియు చిన్నారుల కోసం అనేక ఆవిష్కరణల కారణంగా బొమ్మల డిమాండ్ కూడా పెరుగుతోంది.

ఎప్పటికప్పుడు మారుతున్న వినియోగ విధానాలు మరియు ఈ-కామర్స్ వేగవంతమైన పెరుగుదలతో గత దశాబ్దంలో తలసరి వ్యర్థాల ఉత్పత్తి క్రమంగా పెరిగింది. దీంతో నగరాల్లో వ్యర్థాల నిర్వహణ పట్టణ స్థానిక సంస్థలకు సవాలుగా మారింది. 2026 నాటికి 'చెత్త రహిత' నగరాల లక్ష్యంతో గౌరవనీయ ప్రధాన మంత్రి 1 అక్టోబర్ 2021న స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్‌బిఎం 2.0) రెండవ దశను ప్రారంభించారు.

ఒకవైపు బొమ్మలకు పెరుగుతున్న డిమాండ్ మరోవైపు ఘన వ్యర్థాల ప్రభావం నేపథ్యంలో స్వచ్ఛ్ టాయ్‌కాథాన్ అనేది ఎన్ఏపిటి మరియు ఎస్‌బిఎం 2.0 మధ్య భాగస్వామ్యం ఏర్పడింది. ఇది బొమ్మల సృష్టి లేదా తయారీలో వ్యర్థాలను ఉపయోగించడం కోసం పరిష్కారాలను అన్వేషిస్తుంది. పొడి వ్యర్థాలను ఉపయోగించి బొమ్మల డిజైన్‌లలో ఆవిష్కరణలను తీసుకురావడానికి వ్యక్తులు మరియు సమూహాల మధ్య ఈ పోటీ ఏర్పాటు చేయబడుతోంది. ఇది పెద్ద స్థాయిలో తయారు చేయగల సమర్థవంతమైన డిజైన్‌లు, కనీస భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండే బొమ్మలు, అలాగే బొమ్మల సౌందర్యంపై దృష్టి సారిస్తుంది. సెంటర్ ఫర్ క్రియేటివ్ లెర్నింగ్, ఐఐటీ గాంధీనగర్ ఈ కార్యక్రమానికి నాలెడ్జ్ పార్టనర్.

ఈ పోటీ 'స్వచ్ఛ అమృత్ మహోత్సవ్' కింద ప్రారంభించబడుతోంది. 17 సెప్టెంబర్ 2022 సేవాదివాస్ నుండి 2 అక్టోబర్ 2022 స్వచ్ఛతదివాస్ వరకు స్వచ్ఛత కార్యాచరణను పెంపొందించడానికి15 రోజుల పాటు కార్యకలాపాలు నిర్వహించబడుతున్నాయి.

భారత్-యుఎఇ సీఈపీఏ ఇరు దేశాల మధ్య వాణిజ్యంపై గణనీయమైన సానుకూల ప్రభావాన్ని చూపుతుంది

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26: మే 1, 2022 నుండి అమల్లోకి వచ్చిన భారతదేశం-యుఎఇ సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (సీఈపీఏ) ఇప్పటికే ఇరు దేశాల వాణిజ్యంపై గణనీయమైన సానుకూల ప్రభావాన్ని చూపుతోంది.

పెట్రోలియం ఉత్పత్తులను మినహాయించి యూఏఈకి భారతీయ ఎగుమతులు జూన్-ఆగస్టు 2021 మధ్య 5.17 బిలియన్ల అమెరికన్ నుండి జూన్-ఆగస్టు 2022 మధ్య 5.92 అమెరికా బిలియన్లకు పెరిగాయి, ఇది 14% పెరుగుదలను సూచిస్తుంది.

ఇదే కాలంలో (జూన్-ఆగస్ట్ 2022) భారతదేశం అంతర్జాతీయ నాన్-పెట్రోలియం ఎగుమతులు వార్షిక ప్రాతిపదికన 3% వృద్ధి చెందడం గమనించదగ్గ విషయం. యూఏఈకి భారతదేశం నాన్-పెట్రోలియం ఎగుమతుల వృద్ధి రేటు ప్రపంచానికి భారతదేశం నాన్-పెట్రోలియం ఎగుమతుల కంటే దాదాపు 5 రెట్లు ఎక్కువ అని ఇది సూచిస్తుంది.

పెట్రోలియం సంబంధిత దిగుమతులను మినహాయిస్తే, అదే మూడు నెలల కాలంలో యూఏఈ నుండి భారతీయ దిగుమతులు 5.56 బిలియన్ల అమెరికన్ డాలర్లు (జూన్-ఆగస్టు 2021) నుండి 5.61 బిలియన్ల అమెరికన్ డాలర్లుకు (జూన్-ఆగస్టు 2022) పెరిగాయి అంటే శాతం పరంగా 1% పెరుగుదల.

ఉక్రెయిన్‌లో సంఘర్షణ, చైనాలో కోవిడ్-19 సంబంధిత లాక్‌డౌన్‌లు, పెరుగుతున్న ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, ఆశించిన విధానం వంటి ముఖ్యమైన స్థూల ఆర్థికపరమైన ఒడిదొడుకుల నేపథ్యంలో భారతదేశం చమురుయేతర ఎగుమతి వృద్ధి సంవత్సర ప్రాతిపదికన దాదాపు 14% పెరుగుతుందని గమనించవచ్చు. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలలో కఠినతరం, ప్రపంచ వృద్ధి మందగమనం తత్ఫలితంగా తగ్గిన డిమాండ్, ప్రపంచ వాణిజ్యంలో తగ్గుదల (2022 క్యూ1లో వృద్ధి 3.2%కి తగ్గింది, 2021 క్యూ4లో 5.7%) మొదలైనవి.

మొత్తం 2022 సంవత్సరానికి డబ్ల్యూటిఓ ప్రపంచ వాణిజ్య వృద్ధి అంచనా ఏప్రిల్ 2022లో 3% వద్ద ఉంది. ఏప్రిల్ 2022 నుండి స్థూల ఆర్థిక హెడ్‌విండ్‌లు మరింత దిగజారుతున్నందున ఈ సూచన క్రిందికి సవరించబడుతుందని భావిస్తున్నారు.

ఎగుమతిదారులు సీఈపీఏ వినియోగం పెరగడంతో పాటు యూఏఈలోని ఇండియన్ మిషన్‌తో కలిసి, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో యూఏఈ లో వాణిజ్య ప్రమోషన్ ఈవెంట్‌ల శ్రేణిని నిర్వహించడం ద్వారా వాణిజ్య శాఖ అంకితభావంతో భారతీయ ఎగుమతులు రాబోయే నెలల్లో మరింత పెరిగే అవకాశం ఉంది.

భారతదేశం-యుఎఇ సిఇపిఎ విశ్లేషణ జూన్-ఆగస్టు 2022 నుండి చమురు వాణిజ్యం గణాంకాలను మినహాయించి నిర్వహించబడింది. మే నెలను ట్రాన్సిటరీ పీరియడ్‌గా పరిగణించడం వల్ల విశ్లేషణ ప్రయోజనం కోసం చేర్చలేదు. చమురు వాణిజ్యం చమురు/పెట్రోలియం ఉత్పత్తులలో దిగుమతి పెరుగుదలగా పరిగణించబడలేదు, ప్రపంచ ధరల పెరుగుదల కారణంగా ఎక్కువగా ఉంటుంది. ఇంకా, యూఏఈ నుండి చమురు దిగుమతులలో ఎక్కువ భాగం క్రూడ్ పెట్రోలియం అని పేర్కొనడం సముచితం, దీనికి డిమాండ్ అస్థిరమైనది మరియు కస్టమ్స్ సుంకం చాలా తక్కువగా ఉంటుంది.

మొరేనాలో ఎన్ ఎస్ సి సేంద్రియ విత్తన వ్యవసాయ క్షేత్రానికి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శంకుస్థాపన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26: కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ ఈ రోజు మొరేనా లో జాతీయ విత్తన సంస్థ (ఎన్ ఎస్ సి) సేంద్రియ విత్తన క్షేత్రానికి శంకుస్థాపన చేశారు. ఇది పూర్తయిన తరువాత, నూనెగింజల కొత్త సేంద్రియ విత్తనాలు మధ్యప్రదేశ్ రైతులకు లభ్యం అవుతాయి. ఈ క్షేత్రం ద్వారా రైతులకు ఆధునిక పద్ధతులను పరిచయం చేస్తారు, వారు అధిక దిగుబడినిచ్చే విత్తనాలను పొందుతారు. వారి సామాజిక-ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది.

చంబల్ లోని జాతీయ వన్యప్రాణి అభయారణ్యంలో 207 హెక్టార్ల భూమిని డీ-నోటిఫికేషన్ కు సిఫారసు చేస్తూ పర్యావరణ, అటవీ , వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఒక ముఖ్య నిర్ణయం తీసుకుందని ఈ సందర్భంగా శ్రీ తోమర్ ప్రకటించారు. ఈ అభయారణ్య ప్రాంతం రెవెన్యూ భూమి కావడం వల్ల ఇసుక లభ్యత స్థానిక స్థాయిలో ఉంటుంది, ఇది ఉపాధిని కూడా పెంచుతుంది.

కఠినమైన ప్రాంతంలో భూమిని మెరుగుపరచడం ద్వారా సేంద్రియ విత్తనాల ఉత్పత్తి కోసం మొరేనా (మధ్యప్రదేశ్)లో ఈవ్యవసాయ క్షేత్రాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు శ్రీ తోమర్ తెలిపారు. దీనికోసం మొరేనాలోని నాలుగు గ్రామాల (గడోరా, జఖౌనా, రితోరా ఖుర్ద్ , గోరాఖా) లో 885.34 హెక్టార్ల భూమిని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం కేటాయించింది.

ఈ భూమి చంబల్ లో లోయల కారణంగా వ్యవసాయం సాధ్యం కాని కఠినమైన భూమి. అయితే, రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించడానికి ఎన్ ఎస్ సి కట్టుబడి ఉన్నందున సేంద్రియ విత్తనాల ఉత్పత్తి కోసం వ్యవసాయ క్షేత్రాన్ని అభివృద్ధి చేసే బాధ్యతను వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఎన్ ఎస్ సికి అప్పగించింది. ఎన్ ఎస్ సి 15 లక్షల క్వింటాళ్ల నాణ్యమైన సర్టిఫైడ్ విత్తనాలను ఉత్పత్తి చేసి రైతులకు అందుబాటులో ఉంచుతోంది,

మొరెనా లోయలలో విత్తనాల ఉత్పత్తి భూమిని మెరుగుపరుస్తుంది .భూమి సారవంతమైనదిగా మారుతుంది. భూసంస్కరణల స్ఫూర్తితో స్థానిక రైతులు తమ పొలాల్లోని భూమిని మెరుగుపరచి, అత్యాధునిక శాస్త్రీయ పద్ధతితో విత్తనాలను ఉత్పత్తి చేసి, తక్కువ ఖర్చుతో వ్యవసాయం చేయడం ద్వారా అధిక ఆర్థిక ప్రయోజనాలను పొందగలుగుతారు. రైతులు ఇక్కడ విత్తనోత్పత్తి తాజా పద్ధతులను నేర్చుకుంటారు. స్థానిక ,రాష్ట్ర రైతులకు ఎన్ ఎస్ సి నిపుణులు శిక్షణ ద్వారా తాజా విత్తనోత్పత్తి మెళకువలు బోధిస్తారు. మొరేనాలోని స్థానిక కార్మికులకు భూసంస్కరణలు, పొలంలో విత్తనోత్పత్తి ద్వారా ఉపాధి లభిస్తుంది. మొరెనా క్షేత్రం నుంచి తాజా , జన్యుపరంగా , భౌతికంగా స్వచ్ఛమైన సేంద్రియ నూనెగింజల విత్తనాలను పొందడం ద్వారా రైతులు మంచి ఉత్పత్తిని పొందుతారు, ఇది రాష్ట్రంలోని రైతుల సామాజిక-ఆర్థిక స్థితిని మెరుగుపరచడమే కాకుండా, రైతులకు పోషకాహార భద్రతను కూడా అందిస్తుంది.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీనాయకత్వంలో వ్యవసాయ రంగంలో జరుగుతున్న సర్వతోముఖ కృషి ప్రపంచవ్యాప్తంగా మన దేశం ప్రతిష్టను ఇనుమడింప చేస్తోందని శ్రీ తోమర్ అన్నారు.

వసుధైక కుటుంబం స్ఫూర్తితో మన దేశం పనిచేస్తోందని, 'జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసధాన్' అనే నినాదంతో మొరేనా విత్తన క్షేత్రం రైతుల పురోగతి కోసం సైన్స్, పరిశోధనలను పూర్తిస్థాయిలో వినియోగించుకోనుందని ఆయన తెలిపారు.

విత్తనం అనేది వ్యవసాయానికి ప్రధాన మూలాధారం. ఆధారం. వ్యవసాయానికి మంచి విత్తనాల లభ్యత వ్యవసాయ పర్యావరణ వ్యవస్థకు, మొత్తం ఆర్థిక వ్యవస్థ కు ప్రయోజనం కల్పించడంతో పాటు ఉత్ప త్తి, ఉ త్పాదకత ను పెంచడంతో పాటు రైతులకు అధిక ఆదాయం వస్తుందని శ్రీ తోమర్ అన్నారు.

రాష్ట్రాలకు విత్తన లభ్యతను నిర్ధారించడంతో పాటు, కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా విత్తనాల పంపిణీకి సహాయ పడుతుంది. నాణ్యమైన విత్తనోత్పత్తి , పంటల పెంపు కోసం కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ 2014-15 నుంచి సీడ్స్ అండ్ ప్లాంటింగ్ మెటీరియల్ సబ్ మిషన్ ను అమలు చేసింది, తద్వారా రైతులు తగినంత పరిమాణంలో మెరుగైన విత్తనాలను పొందుతున్నారు. విత్తన నాణ్యత నియంత్రణను వివిధ విత్తన సంబంధిత కార్యకలాపాల ద్వారా రాష్ట్ర , ప్రభుత్వ రంగ విత్తన సంస్థలు బలోపేతం చేస్తున్నాయి. గడచిన 8 సంవత్సరాలలో వాణిజ్య సాగు కోసం 304 రకాలను నోటిఫై చేశారు.

కేంద్ర మంత్రి , స్థానిక ఎంపి శ్రీ తోమర్ కృషితో డీ-నోటిఫికేషన్ కారణంగా, ఈ ప్రాంతం అభయారణ్య ప్రాంతానికి వెలుపల ఉంటుంది, దీని వల్ల ఇక్కడి నుండి ఇసుక స్థానిక స్థాయిలో నిర్మాణ / అభివృద్ధి పనుల కోసం చౌక ధరలకు లభిస్తుంది ఇది కొత్త ఉపాధి అవకాశాలకు కూడా దారితీస్తుంది.

డీ-నోటిఫికేషన్ కు సంబంధించి కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి శ్రీ భూపేంద్ర యాదవ్ ను శ్రీ తోమర్ కోరారు. ఈ ప్రతిపాదనను మంత్రి శ్రీ భూపేంద్ర యాదవ్ అధ్యక్షతన జాతీయ వన్యప్రాణి బోర్డు స్టాండింగ్ కమిటీ 69వ సమావేశంలో చర్చించారు. అభయారణ్యం లోని 207.05 హెక్టార్ల విస్తీర్ణాన్ని ఈ క్రింది విధంగా డీ-నోటిఫై చేయాలని కమిటీ సిఫారసు చేసింది. ఇందులో బరోడియా బిండి (జిల్లాలోని సబల్ గఢ్ శ్రేణిలో 9.49 హెక్టార్లు. షియోపూర్), బర్వాసిన్ (రేంజ్-దేవరి, జిల్లా మొరెనా) లో 118.66 హెక్టార్లు. రాజ్ ఘాట్ (పిప్రాయి) లో 78.90 హెక్టార్లు (రేంజ్- దేవరి, జౌరా, డిస్ట్రిక్ట్-మొరెనా) ఉన్నాయి. ఈ డీ-నోటిఫికేషన్ తో అక్రమ ఇసుక తవ్వకాలను అరికట్టనున్నారు. 4 లక్షలకు పైగా జనాభా నేరుగా సంరక్షిత ప్రాంతంలోని వివిధ ఉత్పత్తులపై ఆధారపడి ఉంటుంది. స్థానిక స్థాయిలో ఇసుక తవ్వకాల కారణంగా ఉపాధి పెరుగుతుంది.

విత్తన వ్యవసాయ క్షేత్రానికి పునాది రాయి వేసిన కార్యక్రమంలో మధ్యప్రదేశ్ ఉద్యాన, ఆహార శుద్ధి శాఖ మంత్రి శ్రీ భరత్ సింగ్ కుష్వాహ శ్రీ ఆందాళ్ సింగ్ కన్సానా, శ్రీ రఘురాజ్ కన్సానా, శ్రీ గిరిరాజ్ దండోటియా, శ్రీ సుబేదార్ సింగ్ సికార్వార్ తో పాటు ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ,రైతులు , కార్మికులు పాల్గొన్నారు. ప్రారంభంలో, ఎన్ ఎస్ సి ఎండి , వ్యవసాయ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ అశ్విని కుమార్ స్వాగతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా శ్రీ తోమర్ రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు.

న్యూఢిల్లీలోని ఏఐఐఎంఎస్‌లో డాక్టర్ భారతీ ప్రవీణ్ పవార్ అధ్యక్షతన ఘనంగా జరిగిన 67వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26: "దేశ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ రోగనిర్ధారణ నిర్వహణ సౌకర్యాలను అందించడంలో మాత్రమే కాకుండా మరణాలను తగ్గించడంలో అలాగే ఎక్కువ మంది అనారోగ్యం నుంచి కోలుకోవడంలో కూడా అత్యుత్తమ సామర్థ్యాన్ని ప్రదర్శించింది" అని న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ 67వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలకు అధ్యక్షత వహించిన కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతీ ప్రవీణ్ పవార్ తెలిపారు. పరిశోధన విభాగంలో ప్రథమ శ్రేణి 10 విద్యా సంస్థల్లో ఏ ఐ ఐ ఎం ఎస్ ర్యాంకింగ్‌పై డాక్టర్ భారతీ ప్రవీణ్ పవార్ సంతోషం వ్యక్తం చేశారు. పరిశోధనతో పాటు రోగి సంరక్షణ సేవా తత్పరత ఉన్న ఏకైక సంస్థ ఇదేనని ఆమె అన్నారు. భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ జారీ చేసిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) ప్రకారం న్యూఢిల్లీలోని ఎయిమ్స్ వైద్య సంస్థల్లో వరుసగా ఐదవ సంవత్సరం ప్రథమ స్థానంలో నిలవడం గర్వించదగ్గ విషయమని ఆమె ప్రశంసించారు. రాబోయే సంవత్సరాల్లో కూడా ర్యాంకింగ్‌ను కొనసాగించాలని ఆమె అధికారులను కోరారు. "విజయం సాధించడం అనేది ఒక ప్రయాణం, గమ్యం కాదు. మనం ఉన్నత ప్రమాణాలను కొనసాగించడమే కాకుండా కొత్త మైలురాళ్లను నెలకొల్పడానికి కృషి చేయాలి మరియు వాటిని సాధించడానికి కృషి చేయాలి" అని ఆమె తెలిపారు.

"ఏ ఐ ఐ ఎం ఎస్ న్యూఢిల్లీ ఇతర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్‌లతో తన విజ్ఞాన నిధి తో బలమైన ఆరోగ్యవంతమైన భారతదేశాన్ని నిర్మించడానికి మార్గదర్శి గా నడుస్తోంది" అని ఆమె పేర్కొంది.

"అందరికీ చేరువలో సంపూర్ణ ఆరోగ్యం అనే లక్ష్యం గురించి మాట్లాడేటప్పుడు, మనం దానిలో మూడు అంశాలను చేర్చాము. మొదటిగా, ఆధునిక వైద్య శాస్త్రానికి సంబంధించిన మౌలిక సదుపాయాల కల్పన మరియు మానవ వనరుల విస్తరణ. రెండవది, సాంప్రదాయ భారతీయ వైద్య విధానంలో పరిశోధనను ప్రోత్సహించడం మరియు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో దాని చురుకైన పాత్ర మరియు మూడవది ఆధునిక మరియు భవిష్యత్తు సాంకేతికత ద్వారా దేశంలోని ప్రతి వ్యక్తికి మరియు ప్రతి గ్రామానికి మెరుగైన మరియు సరసమైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను అందించడం", అని ఆమె జోడించారు. మన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జీ నాయకత్వం లో గ్రామ స్థాయి లో ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూనే, నివారణకు, సంరక్షణకు మరింత ప్రాధాన్యత నిస్తూ సమగ్రంగా పనిచేయడం కేంద్ర ప్రభుత్వ యోజన. పేదలు వైద్యం పై చేసే ఖర్చును తగ్గించడంతోపాటు వైద్యుల సంఖ్యను వేగంగా పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి" అని ఆమె తెలిపారు.

' ఎయిమ్స్ టుడే అండ్ విజన్ ఫర్ 2047" అనే అంశంపై ఎయిమ్స్ లో ఏర్పాటు చేసిన ప్రదర్శనను డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ సందర్శించారు. అత్యుత్తమ పనితీరు కనబరిచిన ఉద్యోగులకు అవార్డులను ప్రదానం చేశారు.

కార్యక్రమంలో ఎయిమ్స్ న్యూఢిల్లీ డైరెక్టర్ డాక్టర్ ఎం. శ్రీనివాస్, అలాగే ఎయిమ్స్ అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్న యమునా నది

యమునానగర్, సెప్టెంబర్ 26: యమునా నది ఉప్పొంగుతోంది. హర్యానాలోని యమునానగర్ జిల్లాలో ఉన్న హత్నీకుండ్ బ్యారేజ్ వద్ద నీటి మట్టం ప్రమాద స్థాయి చేరుకున్నది. ఆ బ్యారేజ్ వద్ద 2,95,912 క్యూసెక్ల నీరు ప్రవహిస్తోన్నట్లు అధికారులు తెలిపారు. ఈ సీజన్‌లో ఇదే అత్యధిక ప్రవాహం అని వెల్లడించారు. వరద నీరు 2.5 లక్షల క్యూసెక్లు దాటితే అప్పుడు దాన్ని తీవ్రమైన వరదగా పరిగణిస్తారు. సాధారణంగా హత్నీకుండ్ నుంచి ఢిల్లీకి నీరు ప్రవహించేందుకు సుమారు 72 గంటల సమయం పడుతుంది. యమునా నదిలో నీటి ఉధృతి పెరగడంతో.. జిల్లా అధికారులు అప్రమత్తత ప్రకటించారు. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో యమునా నది పరివాహక ప్రాంతాల్లో నీటి ప్రవాహం అధికంగా ఉంది. ఈ వర్షాకాలంలో ఇదే అత్యధిక ప్రవాహం అని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వినోద్ కుమార్ తెలిపారు.

ప్రజావాణి దరఖాస్తులపై తక్షణమే పరిష్కారము చేయాలి...కె.శశాంక కలెక్టర్

మహబూబాబాద్, సెప్టెంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణిలో జిల్లా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల దరఖాస్తులను జిల్లా కలెక్టర్ కె. శశాంక , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అభిలాష అభినవ్ , మరో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ తో కలిసి స్వీకరించారు.

ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో (83) అర్జీలు వచ్చాయి. ప్రజా వాణి దరఖాస్తులపై సత్వర పరిష్కార చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

వివిధ శాఖల జిల్లా అధికారులు జిల్లా పరిషత్ సీఈఓ రమాదేవి, డిఆర్డిఓ సన్యాసయ్య, హార్టికల్చర్ ఆఫీసర్ సూర్య నారాయణ,ఆర్.డి.ఓ, తహశీల్దార్

అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్ సాధికార సదస్సు 2022 లో మంత్రవర్గ రౌండ్ టేబుల్ ను ఉద్దేశించి ప్రసంగించిన - కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26: ప్రతి పౌరునికి ప్రభుత్వ సేవలు అందించడంతో పాటు, డిజిటల్ సేవలు అందరికీ అందుబాటులో ఉండేలా చూడటం కోసం, విస్తృతమైన డిజిటల్ మౌలిక సదుపాయాలు, డిజిటల్ వేదికలను అభివృద్ధి చేయడం ద్వారా మాత్రమే మెరుగైన డిజిటల్ భవిష్యత్తును నిర్మించగలమని కేంద్ర సమాచార ప్రసారాల శాఖ సహాయ మంత్రి శ్రీ దేవుసిన్హ్ చౌహాన్ పేర్కొన్నారు. ఈ రోజు రొమేనియాలోని బుకారెస్ట్ లో అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్ (ఐ.ట

దళితుడి కుటుంబానికి విందు ఇచ్చిన సీఎం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26: గుజరాత్‌కు చెందిన పారిశుధ్య కార్మికుడి కుటుంబానికి ఆమ్ ఆద్మీ పార్టీ (ంఖ) కన్వీనర్, ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సోమవారం ఢిల్లీలోని తన నివాసంలో విందు ఇచ్చారు. ఈ సందర్భంగా తన నివాసానికి వచ్చిన పారిశుధ్య కార్మికుడు హర్ష్ సోలంకికి కేజ్రీవాల్ స్వాగతం పలికి.. ఆలింగనం చేసుకున్నారు. సోలంకి సీఎంకు బీఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించారు. ఆ తర్వాత కేజ్రీవాల్‌తో కలిసి సోలంకి కుటుంబ సభ్యులు భోజనం చేశారు. ఈ విందులో ఆప్ రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా సైతం ఉన్నారు. అంతకు ముందు ఢిల్లీ విమానాశ్రయంలో సోలంకికి ఆప్ ఘన స్వాగతం పలికింది.

గుజరాత్ కో ఇన్‌చార్జి రాఘవ్ చద్దా సోలంకి కుటుంబానికి స్వాగతం పలికారు. విందు అనంతరం హర్ష్ సోలంకి కుటుంబం ఢిల్లీలోని ప్రభుత్వ పాఠశాల, ఆసుప్రతిని సందర్శించింది. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఆమ్ ఆద్మీ పార్టీ ట్వీట్ చేసింది. ఆదివారం కేజ్రీవాల్ గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో పారిశుధ్య కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హర్ష్ సోలంకి కేజ్రీవాల్‌ను తన ఇంటికి విందుకు రావాలని ఆహ్వానించాడు. దీంతో కేజ్రీవాల్ సోమవారం ఢిల్లీలోని తన ఇంటికి కుటుంబంతో సహా రావాలని ఆహ్వానించారు.

బీ ఫార్మసీ కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి హరీశ్ రావు

సిద్దిపేట, సెప్టెంబర్ 26: సిద్దిపేటను విద్య, వైద్య క్షేత్రంగా మారుస్తున్నాం. 1350 మంది ఏంబీబీఏస్ విద్యార్థులు ఇక్కడ వైద్య విద్యను అభ్యసిస్తున్నారని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు.

చిన్నకోడూరు మండలం రామంచ శివారులో హైదరాబాద్ ఎగ్జిబిషన్ సొసైటీ వారు నిర్మించనున్న శ్రీ రంగనాయక స్వామి బీ ఫార్మసీ కళాశాల భవన నిర్మాణానికి మంత్రి హరీశ్ రావు శంకుస్థాపన చేసి మాట్లాడారు.

సిద్దిపేటకు బీ ఫార్మసీ కళాశాల రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో వేలాది మంది గ్రామీణ విద్యార్థులకు విద్యనందించడం గొప్ప విషయం అని ప్రశంసించారు. రూ. 26 కోట్లతో ఈ బీ ఫార్మసీ కళాశాల నిర్మిస్తున్నారు.

ఎగ్జిబిషన్‌ల ద్వారా వచ్చే ఆదాయంతోనే ఈ విద్యా సేవ చేస్తున్నారని మంత్రి తెలిపారు. అలాగే భవిష్యత్‌లో ప్రభుత్వంతో మాట్లాడి యూనివర్సిటీ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటాం. వచ్చే విద్యా సంవత్సరం నుంచే ఇక్కడ విద్యార్థులకు తరగతులు ప్రారంభిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

ఈ ప్రాంత విద్యార్థులకు అవసరమైన, ఉపాధి అవకాశాలు కల్పించే కోర్సులను ఏర్పాటు చేస్తాం. కళాశాల భవన నిర్మాణానికి.. ఎగ్జిబిషన్ సొసైటీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని మంత్రి హామీనిచ్చారు.

సిద్దిపేటలో ఎల్‌అండ్ టీ సంస్థతో 500 మందికి శిక్షణ, ఉపాధి కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజా శర్మ, ఏంపీపీ మాణిక్ రెడ్డి, ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ : మండలి చైర్మన్ గుత్తా

నల్లగొండ, సెప్టెంబర్ 26: నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నల్లగొండలోని చాకలి ఐలమ్మ భవన్ ఆమె విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మండలి చైర్మన్ మాట్లాడుతూ..వెట్టిచాకిరిని వ్యతిరేకిస్తూ రజాకార్లు, దేశ్ ముఖ్‌లను ఎదురించి పోరాడిన ధీర వనిత ఐలమ్మ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతులను ప్రభుత్వ పరంగా నిర్వహిస్తున్నందుకు సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి , జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి,

ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందాడి సైదిరెడ్డి తదితరులు ఉన్నారు.

జిల్లాకే ఎన్టీఆర్ పేరు పెట్టగా.. యూనివర్శిటీది ఏముంది : లక్ష్మీపార్వతి

అమరావతి, సెప్టెంబర్ 26: ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరు మార్చడంపై తెలుగు అకాడమి చైర్‌పర్సన్, ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీపార్వతి స్పందించారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన ఒక జిల్లాకే ఆ మహానీయుడు పేరు పెట్టగా.. యూనివర్శిటీది ఏముంది అంటూ ప్రశ్నించారు. ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరును ఎందుకు మారుస్తున్నారో సీఎం జగన్ అసెంబ్లీలో అంత వివరంగా చెప్పినా ఆందోళనలు చేయాలని చూడటం విచారకరమన్నారు. ఎన్టీఆర్‌కు ద్రోహం చేసినవారు ఇప్పుడు ఆయన గురించి మొసలికన్నీరు కారుస్తున్నారన్నారు. ఎన్టీఆర్‌తో తన పెండ్లిపై కూడా తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆరోగ్య విశ్వవిద్యాలం పేరు మార్పును నిజమైన ఎన్టీఆర్ అభిమానులు బాధపడితే ఓకే కానీ ఎన్టీఆర్ హత్యకు కారణమైన వారు బాధపడుతున్నట్లు నటిస్తున్నారని లక్ష్మీపార్వతి ధ్వజమెత్తారు. చంద్రబాబు 14 ఏండ్ల పాలనలో ఒక్క పథకానికైనా శాశ్వతంగా ఎన్టీఆర్ పేరు పెట్టారా? అని ప్రశ్నించారు. అలా ఒక్క పేరు కూడా పెట్టని నాయకులు ఇప్పుడు యూనివర్శిటీ పేరు మార్పుపై దొంగ బాధను వొలకబోస్తున్నారని మండిపడ్డారు. అంతపెద్ద జిల్లాకే ఎన్టీఆర్ పేరు పెడితే యూనివర్శిటీ గురించి ఆలోచించడమేంటో అని అన్నారు.

ప్రజారోగ్య బీమా పథకంలో పీఎం-జే లబ్ధిదారులు అత్యంత కీలకం-డాక్టర్ మన్సుఖ్ మాండవీయ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26: ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన (ఆయుష్మాన్ భారత్-పీఎంజే) నాలుగవ వార్షికోత్సవం, ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటైన రెండు రోజుల 2022 ఆరోగ్య మేథోమదన సదస్సును కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ఈ రోజు ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర రైల్వే, కమ్యూనికేషన్లు, ఎలక్ట్రానిక్స్ ఐటీ శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి భారతి ప్రవీణ్ పవార్, నీతి ఆయోగ్ సభ్యుడు (ఆరోగ్యం) డాక్టర్ వినోద్ పాల్, ఉత్తరాఖండ్ రాష్ట్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ ధన్ సింగ్ రావత్,నేషనల్ హెల్త్ అథారిటీ సీఈఓ డాక్టర్ ఆర్ఎస్ శర్మ పాల్గొన్నారు.

ప్రపంచంలో అతిపెద్ద ప్రజారోగ్య బీమా పథకంలో లో పీఎంజే లబ్ధిదారులను పెద్ద సంఖ్యలో ప్రయోజనం పొందుతున్నారని డాక్టర్ మన్సుఖ్ మాండవీయ తెలిపారు. దేశంలో 33 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలలో 19 కోట్లకు పైగా ఆయుష్మాన్ కార్డ్‌లు జారీ అయ్యాయని అన్నారు. 24 కోట్లకు పైగా ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య ఖాతాలు పనిచేస్తున్నాయని డాక్టర్ మాండవీయ తెలిపారు. దేశంలో అమలు జరుగుతున్న ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్‌లో ఇది ఒక ముఖ్యమైన ఘట్టంగా గుర్తింపు పొందిందని అన్నారు . ప్రస్తుతం రోజుకు 4.5 లక్షల కార్డులు జారీ అవుతున్నాయని డాక్టర్ మాండవీయ తెలిపారు. రోజుకు 10 లక్షల ఆయుష్మాన్ కార్డులు జారీ చేయాలని లక్ష్యంగా నిర్ణయించామని ఆయన తెలిపారు.

సాంకేతిక సహకారంతో సమాజంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తున్నదని డాక్టర్ మాండవీయ వెల్లడించారు. ఆరోగ్య సేవల లభ్యతలో ధనికులు, పేదల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించడంలో పీఎం-జే విజయం సాధించిందని మంత్రి అన్నారు.

ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, ఆరోగ్య రంగాల మధ్య సమన్వయం సాధించి దేశంలో ప్రజలందరికి ఆరోగ్య సంరక్షణ ను అందుబాటులోకి తీసుకురావాలన్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆశయాన్ని అమలు చేయవచ్చునని శ్రీ అశ్వినీ వైష్ణవ్ అన్నారు. రాబోయే రానున్న కొద్ది సంవత్సరాల కాలంలో దేశంలో ప్రతి గ్రామం హై స్పీడ్ ఆప్టికల్ ఫైబర్ అందుబాటులోకి వస్తుందని అన్నారు. దీనివల్ల అనుసంధానం జరిగి అంతరాయం లేకుండా ఆరోగ్య సేవలు అందుతాయని మంత్రి చెప్పారు. ఆరోగ్య లబ్ధిదారుల సమాచార గోప్యత రక్షించడానికి ప్రభుత్వం తగిన చట్టపరమైన వ్యవస్థకు రూపకల్పన చేస్తుందని శ్రీ వైష్ణవ్ హైలైట్ అన్నారు.

డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ మాట్లాడుతూ దేశం ఆరోగ్య సేవలు సాంకేతికత ఆధారంగా అమలు జరుగుతున్నాయని అన్నారు. ఆరోగ్య సేవలు సమాజంలో అట్టడుగు వర్గాలకు కూడా చేరువలోకి వచ్చాయని పేర్కొన్నారు. ప్రజలకు అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడానికి తమ ప్రభుత్వం సమగ్రంగా కృషి చేస్తోందని ఆమె తెలిపారు. పీఎం-జే 4 సంవత్సరాలు, మరియు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ 1 సంవత్సరం పూర్తి చేసుకోవడం పట్ల డాక్టర్ పవార్ హర్షం వ్యక్తం చేశారు. సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయి అని డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ అన్నారు. దేశంలో ఆరోగ్య మౌలిక సదుపాయాలను డిజిటలైజ్ చేయడంలో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ అనేక రెట్లు ప్రభావం చూపుతుందని ఆమె అన్నారు.

2030 నాటికి సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ సేవలను అందించేందుకు పటిష్టమైన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల అవసరమవుతాయని నీతి ఆయోగ్ సభ్యుడు (ఆరోగ్యం) డాక్టర్ వి.కే. పాల్ అన్నారు.

ఆరోగ్య సేవలను అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు కేంద్ర రాష్ట్ర స్థాయిలో కృషి చేస్తున్న వారిని నేషనల్ హెల్త్ అథారిటీ సీఈఓ డాక్టర్ ఆర్ఎస్ శర్మ అభినందించారు. సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ లక్ష్యాన్ని సాధించేందుకు అందరికీ నాణ్యమైన విశ్వాసనీయ ఆరోగ్య సేవలు అందుబాటులోకి రావాలని అన్నారు,.

హెల్త్ క్లెయిమ్స్ ఎక్స్ఛేంజ్ (ఊఅచీ), నేషనల్ ఈ -రూపి పోర్టల్ మరియు డిజిటలైజేషన్ కోసం రూపొందించిన కార్యాచరణ ప్రణాళికతో సహా అనేక కొత్త కార్యక్రమాలను కేంద్ర ఆరోగ్య మంత్రి ప్రారంభించారు. నేషనల్ హెల్త్ అథారిటీ వార్షిక నివేదిక , కాఫీ టేబుల్ బుక్ మరియు ఉత్తమ విధానాల బుక్‌లెట్ డిజిటల్ వెర్షన్‌లు కూడా ఆవిష్కరించబడ్డాయి. ప్రచురణలను జూఎతీజీఎ.ణనీల.తిని లో చూడవచ్చు.

"డిజిటల్ హెల్త్ ఎక్స్‌పో"ను డాక్టర్ మాండవీయ ప్రారంభించారు. ఔఎఅ (ఇ హాస్పిటల్ మరియు ఆరోగ్య సేతును ప్రదర్శించడం), అ-ఆంఅ, కర్ణాటక ప్రభుత్వం, , ంచిూ ఇండియా, గూగుల్, మైక్రోసాఫ్ట్, వైజాగ్ కు చెందిన వైద్య పరికరాల అంకుర సంస్థలు, టాటా మెడికల్ అండ్ డయాగ్నోస్టిక్స్, రిలయన్స్ డిజిటల్ హెల్త్, హిటాచీ ఓఉఖీఓ, ఖజీఎబిఎ, బజాజ్ ఫిన్‌సర్వ్ హెల్త్ ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగానికి చెందిన సంస్థలు "డిజిటల్ హెల్త్ ఎక్స్‌పో"లో పాల్గొన్నాయి.

హాంకాంగ్ హాస్పిటల్ అథారిటీ, కామన్వెల్త్ సెంటర్ ఫర్ డిజిటల్ హెల్త్, వరల్డ్ బ్యాంక్, సెంటర్ ఫర్ మెడికేర్ అండ్ మెడిసిడ్ ఇన్నోవేషన్, గ్లోబల్ హెల్త్ పేమెంట్ ఒఒఅ, జూం, మెక్సికో ఆరోగ్య శాఖ థాయిలాండ్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ, ఆస్ట్రేలియాకి చెందిన ఫార్మాస్యూటికల్ బెనిఫిట్స్ అడ్వైజరీ కమిటీ ప్రతినిధులతో పాటు భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ మరియు సాంకేతికతకు సంబంధించిన వివిధ సంస్థల ప్రతినిధులు మొదటి రోజు కార్యక్రమంలో పాల్గొన్నారు. సార్వత్రిక ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన ప్రణాళిక రూపకల్పన, డిజిటల్ హెల్త్‌లో ఇంటర్-ఆపరేబిలిటీని ప్రోత్సహించడం, పీఎం-జే సామర్థ్యాన్ని పెంపొందించడం, డిజిటల్ హెల్త్, సమాచార గోప్యత మరియు భద్రత లాంటి ప్రధాన అంశాలపై చర్చలు జరిగాయి.

ఈశాన్య భారతదేశంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు 'సింపో ఎన్ ఈ ' వర్చువల్ గా ప్రారంభించిన కేంద్ర మంత్రి శ్రీ,జి.కిషన్ రెడ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26: ఈశాన్య భారతదేశంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు రూపొందించిన 'సింపో ఎన్ ఈ ' కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో ఈరోజు కేంద్ర పర్యాటక, ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ,జి.కిషన్ రెడ్డి ప్రారంభించారు. రెండు రోజుల పాటు సమావేశం జరుగుతుంది. ప్రారంభ కార్యక్రమంలో ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ కార్యదర్శి శ్రీ లోక్ రంజన్, ఎనిమిది రాష్ట్రాలు, ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ సీనియర్ అధికారులు, పర్యాటక అభివృద్ధి సంస్థల సీనియర్ అధికారులు, పర్యాటక సంస్థల ప్రతినిధులతో సహా పర్యాటక రంగానికి చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా 2022 సెప్టెంబర్ 24, 27 తేదీల్లో ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ 'సింపో ఎన్ ఈ 'ని నిర్వహిస్తోంది. వర్చువల్ విధానంలో జరిగే సమావేశంలో ఈశాన్య భారతదేశంలో పర్యాటక రంగం అభివృద్ధికి గల అవకాశాలు, ఇంత కాలం ఎక్కువ గుర్తింపు పొందని పర్యాటక ప్రాంతాలకు గుర్తింపు సాధించేందుకు అనుసరించాల్సిన కార్యాచరణ కార్యక్రమాన్ని సమావేశం చర్చించి పర్యాటక రంగ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందిస్తారు. పర్యాటక రంగ అభివృద్ధికి దోహదపడే వివిధ ఆలోచనలు, సూచనలను వివిధ వర్గాలకు చెందిన ప్రతినిధులు, విధాన నిర్ణేతలు, సామాజిక మాధ్యమాలను ప్రభావితం చేయగల వ్యక్తులు, పర్యాటక సంస్థల ప్రతినిధులు, ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రతినిధుల నుంచి స్వీకరించి, చర్చించి ఒక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తారు. ఈశాన్య భారతదేశంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, పర్యాటక రంగంతో సంబంధం ఉన్న వివిధ వర్గాలతో విస్తృత్వంగా చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు 'సింపో ఎన్ ఈ 'పేరిట సమావేశాలు నిర్వహించాలని ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్ణయించిందిరుచికర ఆహారం, సంస్కృతి, అద్భుతమైన ప్రకృతి దృశ్యాలు, వారసత్వం మరియు వాస్తుశిల్పం కలిగి ఉన్న . ఈశాన్య భారతదేశం ప్రపంచంలో అత్యంత అందమైన ప్రదేశాలలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఈ ప్రాంతంలో పర్యాటక రంగాన్ని పెంపొందించడానికి అనేక అవకాశాలు ఉన్నాయి.దీనిని గుర్తించిన శ్రీ కిషన్ రెడ్డి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని 'సింపో ఎన్ ఈ ' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

కార్యక్రమాన్ని ప్రారంభించిన శ్రీ కిషన్ రెడ్డి ఈశాన్య భారతదేశాన్ని పర్యాటకుల స్వర్గ ధామంగా వర్ణించారు."ఈశాన్య భారతదేశం ప్రకృతి సౌందర్యం, విశిష్ట సంస్కృతుల అరుదైన సమ్మేళనం మరియు సహజ వనరులు సమృద్ధిగా ఉన్న ప్రాంతం. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఈశాన్య ప్రాంతం వేగంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యానికి కట్టుబడి ఉంది.." అని కిషన్ రెడ్డి అన్నారు. ఈశాన్య ప్రాంత పర్యాటక సామర్థ్యాన్ని గుర్తించి ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు 'సింపో ఎన్ ఈ ' సహకరిస్తుందని శ్రీ కిషన్ రెడ్డి అన్నారు.

ఈశాన్య ప్రాంతంలో పర్యాటక రంగం మరింత అభివృద్ధి సాధించేందుకు గల అవకాశాలను 'సింపో ఎన్ ఈ ' కార్యక్రమం ద్వారా గుర్తిస్తామని కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ లోక్ రంజన్ అన్నారు. ఈశాన్య ప్రాంత పర్యాటక రంగ అభివృద్ధిలో 'సింపో ఎన్ ఈ 'ఒక పెద్ద అడుగుగా ఉంటుందని అన్నారు. సమావేశంలో పాల్గొన్న వారు అందించే సూచనలు, సలహాలు, అభిప్రాయాలను మంత్రిత్వ గుర్తించి కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తుందని అన్నారు.

ఈశాన్య ప్రాంత మండలి కార్యదర్శి శ్రీ కె. మోసెస్ చలై ప్రసంగిస్తూ 'సింపో ఎన్ ఈ ' ద్వారా ఈశాన్య ప్రాంతంలో తదుపరి స్థాయి పర్యాటక వృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఇటీవలి సంవత్సరాలలో పర్యాటకం పుంజుకుందని పేర్కొన్న శ్రీ మోసెస్ సాంకేతికత మరియు డిజిటలైజేషన్‌తో ఈ ప్రాంతంలో పర్యాటకం గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని అన్నారు.

ఈశాన్య ప్రాంత హస్తకళలు, చేనేత అభివృద్ధి సంస్థ ఎండీ బ్రిగేడియర్ ఆర్.కె.సింగ్ (రిటైర్డ్) పర్యాటక రంగంతో సంబంధం ఉన్న వారందరి సహకారంతో ఈశాన్య ప్రాంతంలో పర్యాటక రంగ అభివృద్ధికి అవసరమైన చర్యలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. ఈశాన్య ప్రాంత హస్తకళలు, కళాకారుల నైపుణ్యం మరియు గొప్పతనాన్ని ప్రదర్శించే ప్రత్యేక టూరిజం ఎక్స్‌పోలను నిర్వహిస్తామని అన్నారు.

ఈశాన్య ప్రాంత ఆర్థిక సంస్థ సీఎండీ శ్రీ.పీ.వీ.ఎస్.ఎల్. ఎన్ మూర్తి మాట్లాడుతూ పర్యాటక రంగంలో ఏర్పాటైన అంకుర సంస్థలు ఈశాన్య ప్రాంత పర్యాటక రంగం రూపురేఖలు మార్చాయని అన్నారు.

ఈ రోజు జరిగిన సమావేశంలోషిల్లాంగ్‌కు చెందిన జానపద సంగీత బృందం 'సమ్మర్‌సాల్ట్' పాల్గొంది. ఈశాన్య ప్రాంత అభివృద్ధిలో సంగీతం కీలక పాత్ర పోషిస్తుందని బృందం సభ్యుడు కిట్ షాంగ్‌ప్లియాంగ్ పేర్కొన్నారు. సంగీతానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

ద్విచక్ర వాహనాలపై ఈశాన్య ప్రాంతంలో పర్యటిస్తున్న టీమ్ వాండరర్స్ సభ్యులు తమ అనుభవాలను వివరించారు. బృందం సభ్యుడు శ్రీ పవన్ సలహాలు అందించారు.

సమావేశంలో వివిధ వర్గాలకు చెందిన ప్రతినిధులు, విధాన నిర్ణేతలు, సామాజిక మాధ్యమాలను ప్రభావితం చేయగల వ్యక్తులు, పర్యాటక సంస్థల ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ పర్యాటక శాఖ అధికారులు, స్థానిక పర్యాటక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

పర్యాటకులు, పర్యాటక సంస్థలు ఎదుర్కొంటున్న రవాణా, మౌలిక సదుపాయాల సమస్యలకు పరిష్కార మార్గాల రూపకల్పన, వివిధ పర్యాటక ప్రాంతాలపై మరింత ప్రచారం కల్పించి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు 'సింపో ఎన్ ఈ ' ప్రణాళిక రూపొందించి అమలు చేస్తుంది.

'సింపో ఎన్ ఈ ' ముగింపు సమావేశం 2022 సెప్టెంబర్ 27 న జరుగుతుంది. సమావేశంలో ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ సహాయ మంత్రి శ్రీ.బి.ఎల్.వర్మ పాల్గొంటారు.

భూ పరిహారం కోసం రోడ్డెక్కిన ముప్పాళ్ల మహిళా రైతులు

ఎన్టీఆర్ జిల్లా, సెప్టెంబర్ 26: ముప్పాళ్లపాడు మహిళా రైతులు ఆందోళనకు దిగి రోడ్డుపై బైఠాయించారు. పవర్ గ్రిడ్ సంస్థకు ఇచ్చిన భూములకు పరిహారం ఇప్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. చందర్లపాడు-నందిగామ రోడ్డుపై మహిళా రైతులు బైఠాయించడంతో కొద్దిసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. మూడేండ్ల క్రితం పరిహారంగా వచ్చిన మొత్తాన్ని ఒక వ్యక్తి తన ఖాతాలో వేసుకుని తమకు ఇబ్బందులకు గురిచేస్తున్నాడని వారు ఆరోపిస్తున్నారు.

ముప్పాళ్ల పవర్ గ్రిడ్ సంస్థకు చందర్లపాడు మండలం పరిధిలోని ముప్పాళ్లపాడు రైతులు తమకు చెందిన 10 ఎకరాల భూమిని ఇచ్చారు. ఈ భూములకు ఇంతవరకు నష్టపరిహారం అందకపోవడంతో వారు ఆందోళనకు దిగారు. ముఖ్యంగా మహిళారైతులు చందర్లపాడు-నందిగామ ప్రధానరోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. తమకు న్యాయంగా రావాల్సిన పరిహారాన్ని ఇప్పించాలని, న్యాయం చేయాలంటూ అధికారుల చుట్టూ తిరుగుతున్నా తమకు న్యాయం జరుగడం లేదని వారు విచారం వ్యక్తం చేస్తున్నారు.

ఈ విషయంలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

తమ భూములకు చెందిన పరిహారాన్ని ఇదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి తన ఖాతాలో వేసుకున్నట్లు మహిళా రైతులు ఆరోపిస్తున్నారు. ఆయన నుంచి తమకు న్యాయంగా రావాల్సిన పరిహారం ఇప్పించాలని వారు వేడుకుంటున్నారు. కలెక్టర్ ఆదేశాలను సైతం కిందిస్థాయి సిబ్బంది పట్టించుకోవడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇదేసమయంలో అటుగా వచ్చిన ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావును మహిళా రైతులు అడ్డుకున్నారు.

మూడేండ్లుగా తిరుగుతున్నా తమకు న్యాయం జరగడం లేదని వారు చెప్పారు. సమస్యను పరిష్కరించకపోతే తమ ఆందోళనను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు.

భూ నిర్వాసితులందరికి న్యాయం చేస్తాం : మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి, సెప్టెంబర్ 26: భూ నిర్వాసితుల త్యాగం వెలకట్టలేనిది. నిబంధనలకు లోబడి అర్హులైన నిర్వాసితులందరికి అందరికి పరిహారం అందిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. బండరావిపాకులలో నూతనంగా నిర్మించిన పశు వైద్యశాల, ఆరోగ్య ఉపకేంద్రం, గ్రామ పంచాయతీ భవనాలను మంత్రిని ప్రారంభించి మాట్లాడారు.

మీ ఇండ్లు, భూములు ప్రాజెక్టు కోసం ఇచ్చారు. మీ త్యాగాన్ని ప్రభుత్వం ఎన్నడూ తక్కువ చేసి చూడదు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రకారం లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు మీరు భూములు త్యాగంచేయడం గొప్ప విషయం అన్నారు.

మీరు కోరిన విధంగా 2013 భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు పరిహారం అందిస్తామని మంత్రి హామీనిచ్చారు. ప్రభుత్వపరంగా మీకు అందే ప్రతి సాయం అందేలా చూస్తామని మంత్రి తెలిపారు. చేపల సంఘం ఏర్పాటుకు సహకార శాఖలో నమోదు చేసుకోవాలని సూచించారు.

దసరా తర్వాత కొంకలపల్లి గ్రామస్తులు ఆర్ అండ్ ఆర్ సెంటర్ లో ప్రతి ఒక్కరు ఇంటి నిర్మాణ పనులు మొదటు పెట్టాలన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ జయంతి

మహబూబాబాద్, సెప్టెంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండల కేంద్రంలో మండల రజక సంఘం అధ్యక్షులు బోనగిరి లింగమూర్తి ఆధ్వర్యంలో కీర్తిశేషులు చిట్యాల చాకలి ఐలమ్మ 127 వ జయంతి సందర్భంగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి దేవస్థానం చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు ఏదునూరి శ్రీనివాస్ హాజరై, వారికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ వరలక్ష్మి , సింగిల్ విండో డైరెక్టర్ అనపురం రవి, ఉపసర్పంచ్ శ్రీరాం పురుషోత్తం,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, ఏదు నూరి యాకయ్య వార్డు సభ్యులు, కోణం రమేష్, అనపురం రాణి ,ముత్యాల భవాని, సమ్మయ్య చెరుకు యాకయ్య, ఏదునూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలో తప్పు చేశాడని దళిత విద్యార్థిని చావబాదాడు : టీచర్‌పై కేసు నమోదు

లక్నో,సెప్టెంబర్ 26: పరీక్షలో తప్పు చేశాడని పదవ తరగతి చదివే దళిత విద్యార్థిని స్కూల్ టీచర్ చావబాదిన ఘటన యూపీలోని ఔరియలో కలకలం రేపింది. గాయపడిన బాలుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. బాధిత

చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించిన మంత్రి ఎర్రబెల్లి

వరంగల్ , నిరంకుశ నిజాం రజాకార్లు, దేశ్ ముఖులను ఎదుర్కొన్న వీరనారి, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని శాయంపేట సర్కిల్‌లో గల ఆమె విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..నిజాం పాలన, విస్నూరు దేశ్ ముఖ్‌కి వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు ఐలమ్మ అన్నారు. ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తి దాయకం అన్నారు. ఐలమ్మ స్ఫూర్తి తోనే సీఎం కేసీఆర్ తెలంగాణ సాధించారు.

అదే స్ఫూర్తిని సీఎం కేసీఆర్ కొనసాగిస్తున్నారు. పరిపాలనలో ఉద్యమ స్ఫూర్తిని పాటిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. అందుకే తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రగామిగా మారిందన్నారు.

ఐలమ్మ జయంతి, వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుండటం పట్ల సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ సుందర్ రాజు యాదవ్, వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు గోపి, రాజీవ్ గాంధీ హనుమంతు, కమిషనర్ ప్రావీణ్య, తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 15 నుంచి యూకే, యూరప్ దేశాల్లో శ్రీనివాస కల్యాణాలు

తిరుమల, సెప్టెంబర్ 26: అక్టోబరు 15 నుంచి యూకే, యూరప్ దేశాల్లో శ్రీనివాస కల్యాణాలు నిర్వహించేందుకు టీటీడీ సిద్ధమైంది. ఈ కల్యాణాలు అక్టోబర్ 15 నుంచి నవంబరు 13వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఈ విషయాన్ని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా హిందూ ధర్మ ప్రచారం చేపట్టడంలో భాగంగా శ్రీనివాస కల్యాణాలు చేపడుతున్నామని చెప్పారు. అన్నయ్య భవన్‌లో ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు.

ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులకు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దగ్గర చేయాలని సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ఇప్పటికే శ్రీనివాస కల్యాణాలు, వైభవోత్సవాలు నిర్వహించామని తెలిపారు. ఈ ఏడాది జూన్, జులైలో విదేశాల్లోని తెలుగు సంఘాలు, ఏపీఎన్నార్ టీఎస్ సహకారంతో అమెరికాలోని 9 నగరాల్లో స్వామి వారి కల్యాణాలు జరిపినట్లు చెప్పారు. అక్టోబర్ 15 నుంచి యూకే, యూరప్ దేశాల్లోని తెలుగు సంఘాల సహకారంతో అక్కడి భక్తుల కోరిక మేరకు స్వామివారి కల్యాణోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

అక్టోబరు 15న యూకేలోని బాసింగ్ స్టేక్, 16న మాంచెస్టర్, 22న నార్తన్ ఐర్లాండ్ లోని బెల్ఫాస్ట్, 23న ఐర్లాండ్‌లోని డబ్లిన్ లో కల్యాణాలు జరుగనున్నాయి. అక్టోబరు 29న ఈయూ లోని జురిచ్ స్విట్జర్లాండ్, 30వ తేదీన నెదర్లాండ్స్ లోని ఆమ్స్టర్డామ్. నవంబరు 5న జర్మనీలోని ఫ్రాంక్ఫర్ట్, 6న పారిస్ ఫ్రాన్స్, 12న లండన్, 13న స్కాట్లాండ్ లోని ఎడిన్బర్గ్ లో స్వామివారి కల్యాణాలు జరుగుతాయి. ఈ కార్యక్రమంలో టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులు రాంభూపాల్ రెడ్డి , నందకుమార్ , ఏపీఎన్ ఆర్‌టీఎస్ అధ్యక్ష్యులు మేడపాటి వెంకట్, యూకే తెలుగు అసోసియేషన్ అధ్యక్ష్యుడు కిల్లి సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ..!

-తెలంగాణ హ్యాండ్లూమ్స్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్.

సంగారెడ్డి, సెప్టెంబర్ 26 (నేటి నిజం ప్రతినిధి) తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తి ప్రధాయులని, వారి జీవితం ఆదర్శనీయమని తెలంగాణ హ్యాండ్లూమ్స్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ పేర్కొన్నారు.

చాకలి ఐలమ్మ 127వ జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్ పక్కనగల చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, తెలంగాణ హ్యాండ్లూమ్స్ కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్,జెడ్పీచైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి, వైస్ చైర్ పర్సన్ లతా విజయేందర్ రెడ్డి, తదితరులు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూల మాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ వీర వనిత అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం కవులు, కళాకారులు, తెలంగాణ పోరాట యోధులు ప్రతి ఒక్కరిని గౌరవించుకుంటుందన్నారు. చేతివృత్తులు, కులవృత్తుల వారికి స్వేచ్ఛ లేని పరిస్థితుల నుండి విముక్తి లభించింది అంటే అది చాకలి ఐలమ్మ వల్లేనని అన్నారు. ఐలమ్మ ఆదర్శనీయురాలని సబ్బండవర్గాల వారికి ఆమె సిద్ధాంతాలు,స్ఫూర్తి ఆచరణీయమైనదన్నారు

రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని దేశానికి, ప్రపంచానికి ఆదర్శంగా తీసుకు వెళ్తున్నారని అన్నారు. నిరుపేద, బడుగు ,బలహీన వర్గాలకు పెద్ద ఎత్తున సంక్షేమ ఫలాలు అందిస్తూ దేశానికి రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు.

అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అంటేనే పోరాటాల పురిటి గడ్డన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చేసిన పోరాట పటిమ అన్ని తరాలకు స్ఫూర్తి దాయకం , చిరస్మరణీయమన్నారు.

గతంలోఈ గడ్డ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఈ గడ్డ బిడ్డల జయంతులను జరుపుకోవడం,వారిని స్మరించుకోవడం జరగలేదన్నారు.

తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ,అన్ని వర్గాల అభ్యున్నతికి వివిధ సంక్షేమ పథకాలతో ముందుకు వెళ్తుందని అన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని నిలబెట్టడానికి,ఉద్యమ పోరాట యోధులను స్మరించుకునే విధంగా కార్యక్రమాలు జరుపుకుంటున్నామని పేర్కొన్నారు.

మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలను ఒక ఉన్నతికి చేర్చిన ఘనత చాకలి ఐలమ్మదని, వారి స్ఫూర్తితో,వారి ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్లాలన్నారు.

ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ అధికారి జగదీష్, మున్సిపల్ ఛైర్పర్సన్ లతా విజయేంద్ర రెడ్డి, డి సి సి బి వైస్ చైర్మన్ మాణిక్యం,ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు దుర్గా ప్రసాద్,వివిధ కుల సంఘాల నాయకులు బీర య్య యాదవ్,కిషన్,మల్లికార్జున్,పృత్వీ రాజ్,రమేష్ గౌడ్,మహేష్,నామాల నగేష్,కూన వేణుగోపాల్,టి. కొండా స్వామి, కే.సాయిలు,మాణిక్యం,నహాయ సంక్షేమ అధికారులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

భారతదేశంలో పెట్టుబడులకు ఇదే సరైన తరుణం!

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26: కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సహాయ (ఇన్‌చార్జి) మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ రోజు న్యూయార్క్ నగరంలోని ప్రవాస భారతీయులతో సమావేశం జరిపారు. ప్రపంచానికి పెట్టుబడి గమ్యస్థానంగా భారతదేశం వేగంగా మారుతోందని, దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే ''అత్యుత్తమైన తరుణం'' అని ఆయన వారికి పిలుపునిచ్చారు. కేంద్ర సహాయమంత్రి హోదాలో భూగోళ శాస్త్రాలు, ప్రధానమంత్రి కార్యాలయ వ్యవహారాలు, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు-పెన్షన్ల మంత్రిత్వ శాఖలను కూడా ఆయన పర్యవేక్షిస్తున్నారు. న్యూయార్క్‌లో తన గౌరవార్థం నిర్వహించిన పౌర సన్మానం సందర్భంగా భారతీయ సంతతి ప్రముఖులతో ఆయన ముచ్చటించారు. గత ఎనిమిదేళ్లలో ప్రధాని మోదీ చేపట్టిన వ్యాపార అనుకూల సంస్కరణలు, సమ్మతికోసం అనుమతుల ఆవశ్యకత తగ్గింపు, వెనుకటి తేదీనుంచి అమలులోకి వచ్చే పన్ను విధానం తొలగింపు, కార్పొరేట్ పన్ను సరళీకరణ వంటి సానుకూల అంశాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం "సులభతర వాణిజ్య నిర్వహణలో భారతదేశం ర్యాంకు వెరుగువడిందని, 2014వ సంవత్సరంలో 142గా ఉన్న భారతదేశం ర్యాంకు 2022లో 63కు చేరుకుందని ఆయన అన్నారు.

పెన్సిల్వేనియాలోని పిట్స్‌బర్గ్‌లో జరిగిన "ప్రపంచ స్థాయి స్వచ్ఛ ఇంధన కార్యాచరణ వేదిక - 2022''లో ఉమ్మడి మంత్రిత్వ శాఖల స్థాయి ప్లీనరీ సమావేశం (సి.ఇ.ఎం.13), మిషన్ ఇన్నోవేషన్ (ఎం.ఐ.-7) కార్యక్రమంలో పాల్గొని తిరిగి వచ్చిన అనంతరం న్యూయార్క్‌లోని భారతీయ ప్రవాసులతో కేంద్రమంత్రి మాట్లాడారు. 2022, సెప్టెంబరు 21 నుండి 23వ తేదీ వరకు జరిగిన ఇంధన శిఖరాగ్ర సమావేశంలో విద్యుత్, నూతన-పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ, సైన్స్-టెక్నాలజీ మంత్రిత్వ శాఖ తరఫున ఉన్నత-స్థాయి ఉమ్మడి భారతీయ మంత్రిత్వ ప్రతినిధి బృందానికి జితేంద్ర సింగ్ నాయకత్వం వహించారు. వివిధ రౌండ్‌టేబుల్ సమావేశాల్లో, ఉమ్మడి ప్లీనరీ సమావేశాల్లో జరిగిన చర్చల్లో కూడా ఆయన పాల్గొన్నారు. స్వచ్ఛమైన ఇంధన కార్యక్రమాలు, వాతావరణ చర్యలపై భారతదేశం తరఫున అభిప్రాయాన్ని ఆయా సమావేశాల్లో వివరించారు.

ప్రవాస భారతీయులు, (ఎన్.ఆర్.ఐ.లు) భారతీయ సంతతి వ్యక్తులు (పి.ఐ.ఒ.లు) కూడా ముందుకు వచ్చి, భారతదేశంలో గొప్ప స్టార్టప్ సంస్థల ఏర్పాటు అవకాశాలను అన్వేషించవలసిందిగా ఆహ్వానించారు, భారతదేశంలో స్టార్టప్ కంపెనీల విజయం ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. 77,000కు పైగా స్టార్టప్‌లు, 105 యూనికార్న్ స్థాయి స్టార్టప్‌లతో, భారతదేశ ఆవిష్కర్తలు, ఇంక్యుబేటర్లు, వ్యవస్థాపకులు తమకంటూ ఒక ముద్ర వేస్తున్నారని, ఇది భారతదేశంలోని అవకాశాలను తరచి చూసేందుకు ప్రేరణ ఇచ్చి, ప్రోత్సహించవచ్చని జితేంద్ర సింగ్ అన్నారు. 5జీ, కృత్రిమ మేధో పరిజ్ఞానం (ఎ.ఐ.), డ్రోన్లు, సెమికండక్టర్లు, బ్లాక్ చైన్, హరిత ఇంధనం, అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ...ఇలా వృద్ధికి అవకాశం ఉన్న రంగాలపై దేశంలో ప్రాధాన్యంత పెరుగుతు ఉందని కేంద్ర మంత్రి తెలిపారు-

2020వ సంవత్సరపు జాతీయ విద్యా విధానాన్ని(ఎన్.ఇ.పి.ని) గురించి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. నూతన విద్యావిధానం నేపథ్యంలో విశ్వవిద్యాలయం-విశ్వవిద్యాలయం మధ్య అనుసంధానం, ఉమ్మడి విద్యా కార్యక్రమాలు, క్రెడిట్ పోర్టబిలిటీ, పరిశోధన భాగస్వామ్యాన్ని మెరుగుపరచడానికి అనేక మార్గాలు అందుబాటులోకి వచ్చాయని ఆయన అన్నారు. దేశంలో క్యాంపస్‌లను ఏర్పాటు చేసే విదేశీ విశ్వవిద్యాలయాలకు భారతదేశం ఆహ్వానం పలుకుతోందని, ఈ అవకాశాలను అమెరికన్ విశ్వవిద్యాలయాలు సద్వినియోగం చేసుకుంటాయని తాము ఆశిస్తున్నామని అన్నారు. భాగస్వామ్య విలువలతో కూడిన రెండు ప్రజాస్వామ్య దేశాలుగా, విజ్ఞానాన్ని పరస్పరం ఇచ్చిపుచ్చుకోవడం బలమైన భాగస్వామ్యానికి కీలకమని జితేంద్ర సింగ్ అభిప్రాయపడ్డారు. అమెరికాలోని భారతీయ విద్యార్థులు ఇందులో అంతర్భాగంగా ఉన్నారని అన్నారు, అలాగే విశ్వవిద్యాలయాలు, విద్యా సంస్థల మధ్య సంబంధాలు కూడా ఇరువైపులా ఉన్నాయని, అమెరికాలో పెద్ద సంఖ్యలో భారతీయ విద్యావేత్తలు, పరిశోధనా విద్యార్థులు కూడా ఉన్నారని అన్నారు. అమెరికాలో భారతీయ విద్యార్థులు రెండవ అతిపెద్ద విదేశీ సమూహమని, వారిలోనూ ఎక్కువ మంది సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ (స్టెమ్-ఎస్.టి.ఇ.ఎం.) కోర్సులలో నిపుణులుగా పేర్లు నమోదు చేసుకున్నవారే ఎక్కువని, ఈ అంశమే వారిని అమెరికాలో ప్రత్యేకంగా నిలబెట్టిందని మంత్రి అన్నారు. ఉభయదేశాల మధ్య విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన, శ్రేయస్సు కొనసాగింపునకు వారు దోహదపడ్డారని అన్నారు. రెండు దేశాల మధ్య సాకేతిక పరిజ్ఞాన, పరిశోధనా బంధం, డిజిటల్ యుగానికి, విజ్ఞాన ఆర్థిక వ్యవస్థకు తగిన శక్తినివ్వడానికి, హరిత గ్రహం నిర్మాణానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఇవ్వడానికి దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ రోజు, గూగుల్ మరియు దాని మాతృ సంస్థ అయిన ఆల్ఫాబెట్, మైక్రోసాఫ్ట్, అడోబ్, ఐ.బి.ఎం., ఆల్ఫాబెట్, ట్విట్టర్, ఫెడెక్స్, నెట్‌యాప్, స్టార్టబక్స్ వంటి ఫార్చూన్ 500 కంపెనీలలో చాలా వరకు భారతీయులు నాయకత్వ బాధ్యతలు వహించడమో లేదా సీనియర్ మేనేజిమెంటు విభాగంలో ముఖ్యమైన పాత్ర పోషించడమో జరుగుతోందని, ఇది మనకు, దేశానికి సంతోషదాయకమని కేంద్రమంత్రి అన్నారు.

21వ శతాబ్దపు నిర్దేశిత భాగస్వామ్యానికి మరో రూపంగా భారతదేశం-అమెరికా సంబంధాలు ఆవిర్భవించాయని, ప్రభుత్వ గణాంకాల ప్రకారం, 2021-22 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం నుంచి సరుకుల ఎగుమతులు 417.81 బిలియన్ అమెరికన్ డాలర్లకు చేరాయని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. అంతకు మునుపటి ఆర్థిక సంవత్సరంలో నమోదైన 291.18 బిలియన్ అమెరికన్ డాలర్ల ఎగుమతుల కంటే ఈ వృద్ధి 43.18 శాతం పెరిగిందని అన్నారు. సరుకుల ఎగుమతుల్లో 400 బిలియన్ అమెరికన్ డాలర్ల స్థాయిని దాటడం, భారతదేశం తన ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని సాధించడం ఇదే తొలిసారి అని, ప్రపంచ స్థాయి సంస్థలు తమ సరఫరా వ్యవస్థలను వైవిధ్యపరచాలని, చైనాపై ఆధారపడటాన్ని తగ్గించాలని యోచిస్తున్నందున ప్రస్తుతం భారతదేశం విశ్వసనీయమైన భాగస్వామ్య దేశంగా మారిందని ఆయన అన్నారు.

భారతదేశం 75 సంవత్సరాల స్వాతంత్ర్య వార్షికోత్సవాన్ని దేశంలోనేకాక, ప్రపంచ వ్యాప్తంగా కూడా జరుపుకుంటోందని, శక్తివంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థగా, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా అద్భుతమైన ప్రయాణాన్నికొనసాగిస్తోందని డాక్టర్ జితేంద్ర సింగ్ తన ప్రసంగం చివర్లో పేర్కొన్నారు. కొత్త ఆకాంక్షలకు, ఆశయాలకు భారతీయులు ప్రాతినిధ్యం వహిస్తున్నారని భారతీయ ప్రవాసులకు చెప్పారు. పురోగతి, అభివృద్ధి స్వర్ణయుగమైన 'అమృతకాల్' దిశగా భారతదేశం సాగుతోందని. కాన్సులేట్ సహకారంతో భారతీయ సంఘాల సమాఖ్య (ఎఫ్.ఐ.ఎ.) 2022 ఆగస్టు 21న న్యూయార్క్ నగరంలో అతిపెద్ద స్థాయిలో ఇండియా డే కవాతును నిర్వహించడం చాలా సంతోషదాయకమని అన్నారు, భారతదేశ వైవిధ్యం, కళలు, ఆవిష్కరణలు, క్రీడా విజయాలు, మరెన్నో వేడుకల్లో చేతులు కలపాలని, ఒక దేశంగా భారత్ మరింత ముందుకు పురోగమించడానికి సహకరించాలని ప్రవాస భారతీయ ప్రముఖులకు పిలుపునిచ్చారు. ప్రపంచ స్థాయి స్వచ్ఛ ఇంధన వేదిక సమావేశంలో పాల్గొనడానికి, ప్రముఖ విద్యావేత్తలతో పాటు భారతీయ ప్రవాసులతో అర్థవంతమైన చర్చల్లో పాలు పంచుకోవడానికి అమెరికాలో 5 రోజులు జరిపిన పర్యటన ఫలవంతమైన అనంతరం కేంద్రమంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తిరికి స్వదేశానికి బయలుదేరారు.

మునుగోడులో బీజేపీ గెలిస్తే మోటర్లకు మీటర్లు పెట్టడం ఖాయం : మంత్రి జగదీష్ రెడ్డి

నల్లగొండ, సెప్టెంబర్ 26: మోటర్లకు మీటర్లు పెడుతామని మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి చెబుతున్నాడు. రాజగోపాల్ రెడ్డి తప్పుడు మాటల్తో మీ దగ్గరకు వస్తారు. మునుగోడులో కనుక బీజేపీ గెలిస్తే.. మోటర్లకు మీటర్స్ రావడం ఖాయమని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. పోమవారం నాంపల్లిలో టీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి హాజరై మాట్లాడారు.

2014లో కేసీఆర్‌ను గెలిపించి ప్రజలు అధికారం అప్పగించారు. దీంతో వృద్ధులకు పెన్షన్ పెంచారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్స్ ఇలా అనేక పథకాలు తీసుకొచ్చారు. ప్రజలకు ఎది కావాలో అది అడగక ముందే ఇస్తున్నది సీఎం కేసీఆర్ ఒక్కరే అన్నారు.ఏమీ ఇవ్వకుండా ఉన్న పథకాలను రద్దుచేస్తూ ఎగిరెగిరి పడుతున్న బీజేపీని చూస్తున్నాం. బీజేపీతో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. 24 గంటల ఉచిత కరెంట్ కాంగ్రెస్, బీజేపీ పాలిస్తున్న ఏ రాష్ట్రాల్లో కూడా ఇవ్వడం లేదన్నారు. నాడు నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ గుప్పెట్లో కునారిల్లింది.

సీఎం కేసీఆర్ గెలిలిచాక మిషన్ భగీరథ ను ఇక్కడి నుంచి ప్రారంభించి ఫ్లోరైడ్ భూతాన్ని తరిమికొట్టారన్నారు. మునుగోడులో అభివృద్ధి జరిగింది అంటే.. టీఆర్ఎస్ ఎమ్మెల్యే హయాంలోనే. ప్రస్తుతం మళ్లీ ఉప ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు టీఆర్ఎస్‌కు మాత్రమే ఉందన్నారు. భారీ మెజార్టీతో టీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ : మంత్రి హరీశ్ రావు

సిద్దిపేట, సెప్టెంబర్ 26: మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి నిలువెత్తు ప్రతీక చాకలి ఐలమ్మ అని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. సోమవారం సిద్దిపేట హౌసింగ్ బోర్డు సర్కిల్‌లో చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం మనందరికి గర్వకారణం అన్నారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నాం. ఆమె పోరాట స్ఫూర్తిని పునికి పుచ్చుకుని తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసుకున్నామని మంత్రి పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఐలమ్మ నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని సిద్దిపేట పట్టణంలో ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు.

సిద్దిపేటలో అన్ని సౌకర్యాలతో ఆధునాతన ధోబి ఘాట్ రజకుల సౌకర్యార్థం నిర్మించాం. రానున్న రోజుల్లో ఎంబీసీ కార్పొరేషన్ ద్వారా రజకులకు పెద్ద ఎత్తున రుణాలు, స్వయం ఉపాధి యూనిట్లను మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు.

ప్రజా సమస్యల సత్వర పరిష్కానికే ప్రజావాణి...!-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.

సంగారెడ్డి, ఆసెప్టెంబర్ 26: (నేటినిజం ప్రతినిధి):సంగారెడ్డి, సెప్టెంబర్ 26 (నేటి నిజం ప్రతినిధి) ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ తెలిపారు.

సోమవారం కలెక్టరేట్ (గ్రీవెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ధరఖాస్తుదారుల నుండి 45 అర్జీలను స్వీకరించారు.

ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చిన అర్జీదారుల సమస్యలను పరిష్కరించడం పై ఆయా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు.

వెంటనే పరిష్కరించగలిగిన సమస్యలను అప్పటికప్పుడు పరిష్కారం చూపాలన్నారు. తమ పరిధిలో పరిష్కారం కానట్లైతే అట్టి విషయాన్ని స్పష్టంగా అర్జిదారుకు తెలుపాలన్నారు. వచ్చిన అర్జీలన్నింటినీ వెంట వెంటనే పరిష్కరించాలని, జాప్యం చేయరాదని తెలిపారు.

ప్రజావాణి లో ఎక్కువగా భూ సమస్యలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, తదితర అంశాలపై అర్జీలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి ,వివిధ శాఖల అధికారులు,అర్జీ దారులు పాల్గొన్నారు.

15 వ రోజుకు చేరిన అమరావతి రైతుల మహా పాదయాత్ర

అమరావతి, సెప్టెంబర్ 26: అమరావతి రైతుల మహా పాదయాత్ర 15వ రోజుకు చేరుకున్నది. ఇవాల ఏలూరు జిల్లాలో మహా పాదయాత్ర కొనసాగుతున్నది. ఏలూరు జిల్లాలోని గ్రామాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున పాదయాత్ర ప్రారంభమయ్యే ప్రాంతానికి చేరుకుని వారికి మద్దతుగా నిలిచారు. యువత కూడా పెద్ద సంఖ్యలో హాజరైంది. ఇవాళ కొనికి నుంచి ప్రారంభమయ్యే మహా పాదయాత్ర కొత్తూరు వరకు కొనసాగనున్నది.

14వ రోజున 15 కిలోమీటర్లు సాగిన పాదయాత్ర.. కృష్ణా జిల్లా నుంచి ఏలూరు జిల్లాలోకి ప్రవేశించింది. ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గంలోని కొణికి గ్రామం నుంచి 15 వ రోజు పాదయాత్ర మొదలైంది. ఎక్కడికక్కడ స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. దారిపొడవునా ట్రాక్టర్లపై నుంచి రైతులపై పూలవర్షం కురిపించారు. వృద్ధులు, మహిళలు పాదయాత్రలో భాగస్వాముల య్యారు. పాదయాత్రకు అన్ని ప్రాంతాల్లో విశేష స్పందన లభిస్తున్నది. అమరావతిని రాజధానిగా కొనసాగించాలన్న అభిప్రాయాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. కాగా, గుడివాడ సంఘటన దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాదయాత్ర జరుగుతున్న ప్రాంతాల్లో పోలీసులు భారీ బందోబస్తును కల్పించారు. పెదపాడు వద్ద భోజన విరామం కోసం ఆగుతారు.

కృష్ణా జిల్లాలో 6 రోజుల పాటు మహా పాదయాత్ర కొనసాగింది. అనంతరం ఏలూరు జిల్లాలోకి ప్రవేశించింది. కృష్ణా జిల్లా కుదరవల్లికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.. ఏలూరు జిల్లాలోకి పాదయాత్రను ఆహ్వానించారు. అమరావతి నినాదాలతో కృష్ణా, ఏలూరు జిల్లాల సరిహద్దు గ్రామాలు మార్మోగాయి. ఇవాల మొత్తం 15 కిలోమీటర్లు పాదయాత్ర చేయాలని రైతులు నిర్ణయించారు.

గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక

మహబూబాబాద్, సెప్టెంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండలంలోని బొమ్మకల్ గ్రామంలో గౌడ సంఘం నూతన పాలకవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. గౌడ సంఘం సర్పంచ్ గా రాచకొండ వెంకన్న ,ఉప సర్పంచ్ గా పొడిశెట్టి రామచంద్రం , కార్యవర్గ సభ్యులుగా పొడిశెట్టి యాకయ్య ,రమేష్ గిరగాని మల్లయ్య, బీసు యాదగిరి ,రంగు శ్రీనివాస్, కుర్ర వెంకటయ్య, బీసు రాంబాబు ,వెలికట్ట ఐలయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

స్వచ్ఛ వాయు సర్వేక్షణ్- నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (ఎన్‌సీఏపీ) కింద నగరాలకు ర్యాంకింగ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26: సెప్టెంబర్ 23-24 తేదీలలో గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రుల రెండు రోజుల జాతీయ సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ప్రధాని వర్చువల్ విధానంలో ప్రారంభించారు. కాలుష్య నియంత్రణ మరియు నివారణపై సమాంతర సెషన్‌లో, నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (ఎన్‌సీఏపీ) కింద విడుదల చేసిన 'స్వచ్ఛ్ వాయు సర్వేక్షణ్- ర్యాంకింగ్ ఆఫ్ సిటీస్' మార్గదర్శకాల గురించి రాష్ట్రాలకు తెలియజేయబడింది. పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల మంత్రి మార్గదర్శకత్వంలో, జాతీయ స్వచ్ఛమైన గాలి కార్యక్రమం (ఎన్‌సీఏపీ) కింద 2025-26 నాటికి వాయు కాలుష్యం 40 శాతం వరకు తగ్గించేలా రూపొందించిన నగర కార్యాచరణ ప్రణాళికలను అమలు చేయడం కోసం.. దేశంలోని దాదాపు 131 నగరాలకు ర్యాంకింగ్‌ను ప్రోత్సహించేలా స్వచ్ఛ వాయు సర్వేక్షణ్‌ను మంత్రిత్వ శాఖ ప్రారంభించబోతోంది. జనాభా ఆధారంగా 131 నగరాలను మూడు గ్రూపులుగా వర్గీకరించారు. 10 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న 47 నగరాలు మొదటి గ్రూపులో ఉన్నాయి. 3 నుండి 10 లక్షల మధ్య జనాభా కలిగిన 44 నగరాల

గ్రూప్ 1 పరీక్షలు సజావుగా జరిగేలా పరీక్షా కేంద్రాలను సిద్ధం చేయాలి

మెదక్, సెప్టెంబర్ 26: నేటినిజం ప్రతినిధి):రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ 16న నిర్వహించనున్న గ్రూప్ 1 పరీక్షలు సజావుగా జరిగేలా పరీక్షా కేంద్రాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ హరీష్ అధికారులకు సూచించారు సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో గ్రూప్-1 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులు, కేంద్రాలుగా ఎంపిక చేసిన ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు ప్రధానాచార్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అక్టోబర్ 16 న టీఎస్ పి ఎస్ సి ఆధ్వర్యంలో నిర్వహించనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు జిల్లాలో 3,295 అభ్యర్థులు పరీక్ష వ్రాయుటకు 13 కేంద్రాలను గుర్తించడం గుర్తించడం జరిగిందని అన్నారు. మెదక్ లో 6, నరసాపూర్ లో 4, తూప్రాన్ లో 3 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలలో 24 మంది అభ్యర్థులు, 48 మంది అభ్యర్థులు పరీక్ష వ్రాయుటకు వీలుగా రూములను గుర్తించి ఫర్నీచర్, లైట్స్, ఫ్యాన్స్,మంచినీటి సౌకర్యం వంటివి ఏర్పాటు చేయాలని, ప్రతి గదికి సి.సి. కెమెరాలు అమర్చి చీఫ్ సూపరింటెండెంట్ గదికి అనుసంధానం చేసి మానిటరింగ్ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలలో ఉన్న మౌలిక సదుపాయాలతో పాటు సి.సి. కెమెరాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రశ్నా పత్రాలు, ఓ.ఏం.ఆర్. షీట్లు కలెక్టరేట్ లోని స్ట్రాంగ్ రూమ్ నుండి కేంద్రాలకు తరలించుటకు రూట్ మ్యాప్ రూపొందించుకోవాలని అన్నారు. ఆర్.డి.ఓ. లు తమ పరిధిలోని ప్రాంతాలలో ఏర్పాటు చేసిన కేంద్రాలను మరొక్క సారి క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి లోటుపాటలకు తావివ్వకుండా పూర్తి ఈర్పాట్లు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, జిరాక్స్ కేంద్రాలను మూసివేయించాలని అన్నారు. ప్రతి కేంద్రం వద్ద ప్రాథమిక చికిత్స కు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, నిరంతరాయం విద్యుత్ ఉండేలా చూడాలని,అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకునేలా బస్సులు నడపాలని అధికారులకు సూచించారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి ఒక గంట ముందు వచ్చేలా చూడాలని, పరీక్షా కేంద్రాలకు ఎటువంటి (గ్యాడ్జెస్) ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించవద్దని కలెక్టర్ సూచించారు. వికలాంగ అభ్యర్థుల కోసం పరీక్షా కేంద్రాలలో ర్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల నిర్వహణపై సిబ్బందికి శిక్షణ ఇస్తామని అన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన ప్రొఫార్మా ప్రకారం పరీక్షా కేంద్రాలలో ఉన్న వసతులను పరిశీలించి, పరీక్షలు పకడ్బందీగా నిర్వహించుటకు పార్టీ ఏర్పాట్లు చేయాలని, తిరిగి పరీక్షకు ముందు ఒకసారి సమావేశమై ఏర్పాట్లపై సమీక్షిస్తామని కలెక్టర్ హరీష్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రతిమా సింగ్, రమేష్, ఆర్.డి.ఓ. లు సాయిరాం, వెంకట ఉపేందర్ రెడ్డి, డీఈఓ రమేష్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సత్యనారాయణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఆర్.టి.సి. డిపో మేనేజర్ రవిచందర్, కలెక్టరేట్ ఏ.ఓ. యూనుస్, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల ప్రధానాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

జన్మనిచ్చిన తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడుకునవలసిన బాధ్యత ప్రతి బిడ్డపై ఉంది-అదనపు కలెక్టర్ రమేష్ అన్నారు

మెదక్, సెప్టెంబర్ 26: నేటినిజం ప్రతినిధి):జన్మనిచ్చిన తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడుకునవలసిన బాధ్యత ప్రతి బిడ్డపై ఉందని అదనపు కలెక్టర్ రమేష్ అన్నారు. ఈ నెల 24 నుండి అక్టోబర్ 1 వరకు నిర్వహిస్తున్న అంతర్జాతీయ వయో వృద్ధుల వారోత్సవాలలో భాగంగా సోమవారం ప్రజావాణి హాల లో మహిళా, శిశు సంక్షేమం, వికలాంగుల, వయోవృద్ధుల శాఖా ఆధ్వర్యంలో వారం రోజుల పాటు దిన వారీగా నిర్వహిస్తున్న కార్యక్రమాలపై రూపొందించిన గోడ పత్రికను జిల్లా సంక్షేమాధికారి బ్రహ్మాజీతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవమాసాలు మోసి కానీ పెంచిన తల్లిదండ్రులకు పిల్లలు ఎంత చేసిన తక్కువేనని, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ భాద్యత పూర్తి వారిదేనని అన్నారు. వయోవృద్ధుల చట్టం కూడా వారికి రక్షణ నిలుస్తున్నదని, ఎవరైనా తల్లిదండ్రుల పట్ల అమానుషంగా ప్రవర్తించన, పోషణ భాద్యతలు విస్మరించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను చక్కగా చూసుకంటామని అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా సంక్షేమాధికారి బ్రహ్మాజీ మాట్లాడుతూ తల్లితండ్రులు, వయోవృద్ధుల సంరక్షణ అందరిదని తెలుపుతూ వారి ఆరోగ్య పరిరక్షణ కై సూచనలు,తల్లిదండ్రులు, వయో వృద్ధుల పోషణ,సంక్షేమ చట్టం పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డి ఓ శ్రీనివాస్, ఇతర జిల్లా అధికారులు, సంక్షేమ శాఖా సిబ్బంది శ్యామ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ పాయిజన్ పై శిక్షణా కార్యక్రమాలు

మెదక్, సెప్టెంబర్ 26: నేటినిజం ప్రతినిధి):ఫుడ్ పాయిజన్ పై మెదక్ లోని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో వివిధ పాఠశాలల, వసతి గృహ కుకింగ్ సిబ్బందికి, ప్రధానాచార్యులు , డిప్యూటీ వార్డెన్లు, స్టాఫ్ నర్సులకు ఈ నెల 27 నుండి 30 వ రకు ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల వరకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ ఎస్. హరీష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాలు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నామని అన్నారు. తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలల కార్యదర్శి ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న ఎస్సి, ఎస్టీ, బి.సి. మైనారిటీ, కె.జి.బి.వి., మోడల్ స్కూల్స్, సాధారణ గురుకుల పాఠశాలలు, వసతి గృహాలలో పనిచేస్తున్న వారికి ఫుడ్ పాయిజన్ పై అవగాహన కలిగించుటకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

ప్రధానంగా వంట సిబ్బంది పరిశుభ్రత పాటించుట, , నాణ్యమైన బియ్యం, ఆహార వస్తువులు ఉపయోగించుట, ఫుడ్ పాయిజనింగ్ కాకుండా నాణ్యమైన వంట, ఆరోగ్య నిర్వహణ తదితర అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు. ఈ నెల 27 న వంట సిబ్బందికి, 28 న డిప్యూటీ వార్డెన్లకు, 29 న స్టాఫ్ నర్సులకు, 30 న ప్రధానాచార్యులకు శిక్షణ కార్యక్రమాలుంటాయని ఆయన పేర్కొన్నారు.

పజావాణిలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

మెదక్, సెప్టెంబర్ 26: నేటినిజం ప్రతినిధి):ప్రజావాణిలో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి సత్వరమే పరిష్కరించవలసినదిగా అదనపు కలెక్టర్ రమేష్ అధికారులకు సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 40 ఫిర్యాదులను స్వీకరించారు. అందులో 10 విజ్ఞప్తులు రెండు పడకల ఇళ్ల కేటాయింపునకు సంబంధించినవి కాగా మిగతా 30 ఫిర్యాదులు భూ సమస్యలు, ఆసరా పింఛన్లతో పాటు వివిధ శాఖలకు సంబంధించినవి ఉన్నాయి. అట్టి ఫిర్యాదులను ఆయా శాఖాధిపతులకు అందజేస్తూ ప్రజావాణిలో తమ సమస్యలు చెబితే పరిష్కారమవుతాయనే నమ్మకంతో వాగుతారని, వారిని ఆశలను ఒమ్ము చేయకుండా పరిష్కరింపదగ్గ వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి..ఆర్.డి.ఓ శ్రీనివాస్, ఆర్.డి.ఓ లు సాయిరాం, వెంకట ఉపేందర్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పర్యావరణ మంత్రుల జాతీయ సదస్సు నిర్వహణ గుజరాత్‌లోని ఏక్తానగర్‌లో ప్రారంభించిన ప్రధాని

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26: జాతీయ స్థాయి పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రుల సమ్మేళనం గుజరాత్ రాష్ట్రంలోని ఏక్తానగర్‌లో జరిగింది. రెండు రోజుల ఈ సదస్సును నిన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ పద్ధతిలో ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించారు.

దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు చెందిన పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖల మంత్రులు సదస్సులో పాల్గొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర భాయ్ పటేల్ స్వాగతోపన్యాసం, కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ ప్రసంగంతో సదస్సు ప్రారంభమైంది. కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ సహాయ మంత్రి అశ్విని కుమార్ చౌబే, ఇతర ప్రముఖులు కూడా ఈ సదస్సులో పాల్గొన్నారు. రెండు రోజుల ఈ జాతీయ సదస్సులో వివిధ రాష్ట్రాల అటవీ మరియు పర్యావరణ మంత్రులు, సంబంధిత రాష్ట్రాల కార్యదర్శులు, రాష్ట్రాల కాలుష్య నియంత్రణ మండలుల ప్రతినిధులు, ప్రధాన అటవీ సంరక్షణాధికారులు తదితరులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

వర్చువల్ పద్ధతిలో సదస్సును ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ, భారతదేశం కేవలం పునరుత్పాదక ఇంధన రంగంలో భారీస్థాయి పురోగతిని సాధించడమే కాకుండా ప్రపంచంలోని ఇతర దేశాలకు మార్గదర్శకంగా నిలుస్తోందని అన్నారు. భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని, జీవావరణ శాస్త్రాన్ని నిరంతరం బలోపేతం చేస్తోందని ప్రధాన మంత్రి అన్నారు. 2070 సంవత్సరానికల్లా ఉద్గారాలు వెదజల్లే కాలుష్య నియంత్రణలో నెట్ జీరో స్థాయిని సాధించే దిశగా మన అందరి కృషి కొనసాగాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు. హరిత వృద్ధి, హరిత ఉద్యోగాల కల్పనపై దేశం దృష్టిని కేంద్రీకరించిందని అన్నారు. ఈ లక్ష్యాల సాధనలో రాష్ట్రాల పర్యావరణ మంత్రిత్వ శాఖల పాత్ర కూడా చాలా ప్రధానమైనదని ఆయన అన్నారు. "రాష్ట్రాలలో సాధ్యమైనంత వరకు వర్తులాకార ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించాలని పర్యావరణ మంత్రులందరినీ నేను కోరుతున్నాను" అని ప్రధాన మంత్రి అన్నారు. ఘనవ్యర్థాల నిర్వహణపై ప్రచారానికి ఇది గణనీయంగా మద్దతు ఇస్తుందని, ఒకే సారి వినియోగించి వదలివేసే ప్లాస్టిక్ వస్తువులతో ఎదురయ్యే ముప్పు నుంచి మనకు కూడా విముక్తి కలిగిస్తుందని మోదీ పేర్కొన్నారు. పర్యావరణ మంత్రిత్వ శాఖల పాత్రను నియంత్రణ దోరణిలో చూడకూడదని ప్రధాని అభిప్రాయపడ్డారు. చాలా కాలంగా పర్యావరణ మంత్రిత్వ శాఖలు తమ పాత్రను నియంత్రణ ధోరణిలోని నిర్వహిస్తూ ఉండటం ఆందోళన కరమని ఆయన అన్నారు. అయితే, "పర్యావరణ మంత్రిత్వ శాఖ పాత్ర నియంత్రణ ధోరణిలో కాకుండా ఎక్కువగా పర్యావరణ ప్రోత్సాహకారిగానే ఉండాలని, అలాగే ఉంటుందని నేను భావిస్తున్నాను" అని ప్రధాన మంత్రి అన్నారు. వాహనాల స్క్రాపింగ్ విధానం, ఇథనాల్ కలపడం వంటి జీవ ఇంధన చర్యలు తదితర కార్యక్రమాలను రాష్ట్రాలు తమ సొంతం చేసుకోవాలని, వాటిని బలోపేతం చేయడానికి తగిన మద్దతును అందించాలని ఆయన కోరారు. ఈ చర్యలను ప్రోత్సహించడంలో వివిధ రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీతోపాటు, పరస్పర సహకారం ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఏక్తా నగర్‌లోని కేవడియాలో అందుబాటులో ఉన్న అధ్యయన అవకాశాలను గురించి ఆయన ప్రస్తావించారు. పర్యావరణాన్ని బలోపేతం చేయడం, కొత్తగా ఉపాధి అవకాశాల కల్పన, పర్యావరణాన్ని పెంచడానికి పర్యావరణ పర్యాటకాన్ని ఒక మార్గంగా తయారు చేయడం తదితర పరిష్కారాల గురించి ఆయన తన ప్రసంగంలో ప్రస్తావించారు. మన గిరిజన సోదర, సోదరీమణుల సాగిస్తున్న సంపద వృద్ధితో అటవీ సంపద ఎలా పెరుగుతుందో సూచించారు.

సెప్టెంబరు 23న జరిగిన సదస్సులో కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ ప్రసంగించారు. దేశ పర్యావరణ అభివృద్ధి తత్వం, ప్రత్యేక కళలు, వాస్తుశిల్పం అభివృద్ధి తత్వాన్ని చూసి, ఇది పూర్తిగా శ్రేష్ఠ భారత్, ఉత్తమ భారత్ మాత్రమేనని మంత్రులు, అధికారులు ఇక్కడ సర్దార్ పటేల్ విగ్రహం సమక్షంలో పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని యాదవ్ అన్నారు. గ్లాస్గో పర్యావరణ సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచ దేశాలన్నింటికీ మిషన్ లైఫ్ దార్శనికతను అందించారని పేర్కొన్నారు.

జాతీయ కార్యాచరణ ప్రణాళిక, రాష్ట్రాల కార్యాచరణ ప్రణాళికలతో పాటు, మిషన్ లైఫ్‌పై నీతి ఆయోగ్ కార్యనిర్వహణ అధికారులతో చర్చను ఈ సదస్సులో చేపట్టారు. ప్రపంచంలోని పర్యావరణ భద్రతా నిర్వహణా కార్యక్రమంలో ప్లాస్టిక్ నిషేధం అంశం ప్రస్తావనకు వచ్చిందని, అయితే ఈ విషయంలో భారతదేశం అవసరమైన చర్యలు తీసుకుందని యాదవ్ తెలిపారు. దేశంలో అంతరిస్తున్న చిరుతల జాతిని పునరుద్ధరించడం ద్వారా దేశాన్ని పర్యావరణ సామరస్యం వైపు తీసుకెళ్లామని, ప్రధాని నాయకత్వం, దార్శనికతే ఇందుకు కారణమని కేంద్రమంత్రి యాదవ్ అన్నారు.

ఇక వన్యప్రాణుల రక్షణ, జీవవైవిధ్యం, చిత్తడి నేలల సంరక్షణ తదితర అంశాలపై కూడా పర్యావరణ మంత్రుల జాతీయ సదస్సులో చర్చ జరిగింది. భారతదేశానికి 75వరకూ చిత్తడి నేలలకు రామ్‌సర్ సైట్ ప్రతిపత్తి లభించిందని కేంద్ర మంత్రి తెలియజేశారు. వాయు కాలుష్యంపై ఆందోళనతోపాటు వ్యవసాయక అటవీ అంశాన్ని సదస్సులో చర్చనీయాంశంగా చేర్చినట్లు తెలిపారు. కలసికట్టుగా ఒక బృందంగా పని చేయడం ద్వారా స్వావలంబన సాధించగలమనే ఆశాభావంతో ఈ రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహించినట్టు కేంద్రమంత్రి తెలిపారు.

2022 సెప్టెంబరు 23, 24 తేదీల్లో జరిగిన సదస్సులో జీవితం, జీవనశైలి, వాతావరణ మార్పులు (వాతావరణ మార్పుల ప్రభావంపై నియంత్రణ, వాతావరణ కాలుష్యాల అదుపునకు వాతావరణ మార్పులపై రాష్ట్రాల కార్యాచరణ ప్రణాళికలను సవీకరించడం) తదితర అంశాలపై దృష్టి సారించేందుకు ఆరు సెషన్లలో చర్చగోష్ఠులను నిర్వహించారు. పరివేష్ (సమగ్ర హరిత ఆమోదం కోసం సింగిల్ విండో వ్యవస్థ); అటవీ నిర్వహణ; కాలుష్య నివారణ, నియంత్రణ; వన్యప్రాణుల నిర్వహణ; ప్లాస్టిక్కులు, వ్యర్థాల నిర్వహణపై చర్చగోష్ఠులను నిర్వహించారు.

ఈ నెల 23వ తేదీ జరిగిన మొదటి సెషన్‌లో పరివేష్ (ప్రో-యాక్టివ్ అండ్ రెస్పాన్సివ్ ఫెసిలిటేషన్ బై ఇంటరాక్టివ్ అండ్ వర్చువల్ ఎన్విరాన్‌మెంట్ సింగిల్-విండో హబ్)పై చర్చ జరిగింది. ఆమోదాల మంజూరు ప్రక్రియ వ్యవధిని తగ్గించాలనే ప్రధానమంత్రి దార్శనిక దృక్పథానికి అనుగుణంగా 2018వ సంవత్సరం ఆగస్టు నెలలో పరివేష్ వ్యవస్థను ప్రారంభించారు. 2014 నుంచి ట్రెండ్ అనాలిసిస్ ద్వారా, పర్యావరణ క్లియరెన్స్ (ఇ.సి.) అటవీ అనుమతి (ఎఫ్.సి.) మంజూరులో తీసుకున్న వ్యవధిని తగ్గించడంలో అనేక విధాన సంస్కరణలతో కలిపి పరివేష్ వ్యవస్థ ఎలా దోహదపడుతుందో చర్చలో వివరించారు.కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి సమయంలో, సేవలను పొందడం కోసం భౌతికంగా స్పృశించే ప్రాంతా లను, స్పర్శించే అవసరాన్ని తగ్గించ డానికి మరింత సాంకేతిక పరిజ్ఞానంతో నడిచే పరిష్కారాల అన్వేషణకు కొత్త తరహా సాధారణ పరిస్థితి మన సమాజాన్ని పురికొల్పింది. సత్వర హరిత ఆమోద ప్రక్రియలు, అనుసరణల కోసం పరివేష్‌పై వినియోగదారుల అనుభవాన్ని మరింత మెరుగుపరచడం అవసరమని భావించారు, అందుకు అనుగుణంగా మొత్తం 16 మాడ్యూళ్లు ,140కి మించిన మరిన్ని కీలక కార్యాచరణలతో పరివేష్ పరిధిని పెంచేందుకు పర్యావరణ మంత్రిత్వ శాఖ చర్యలు చేపట్టింది. కాన్ఫిగర్ చేయదగిన అడ్మిన్ మాడ్యూల్, డెసిషన్ సపోర్ట్ సిస్టమ్ (డి.ఎస్.ఎస్.), మీ ఆమోదాలను తెలుసుకోండి (కె.వై.ఎ.), క్యాంపా(సి.ఎ.ఎం.పి.ఎ.) మేనేజిమెంట్., హెల్ప్‌డెస్క్ నిర్వహణ., లీగల్ రిపోజిటరీ, ఆడిటర్ నిర్వహణ, ఎంటిటీ లెడ్జర్, చెల్లింపు గేట్‌వే. పరివేష్ వర్క్‌ఫ్లో ఆటోమేషన్ ద్వారా దాదాపు 10,000కిపైగా రెగ్యులేటరీ భాగస్వామ్యవర్గాలవారు దీనితో అనుసంధానం అవుతారు.

పరివేష్ అనేది సాంకేతిక పరిజ్ఞానంతో నడిచే, వృత్తిపరంగా నిర్వహించే సంస్థాగత యాంత్రిక వ్యవస్థ అని, గ్రీన్ క్లియరెన్స్‌లు, తదుపరి ఆమోద ప్రక్రియల నిర్వహణ కోసం "సింగిల్ విండో" వేదికగా పరివేష్ పనిచేస్తుందని పేర్కొన్నారు. "కనీస ప్రభుత్వ జోక్యం, గరిష్ట పాలన"ను బలోపేతం చేయడం లక్ష్యంగా పరివేష్ వ్యవస్థను సంపూర్ణంగా తీర్చిదిద్దుతున్నారు. పరివేష్ అభివృద్ధి పనులు ప్రస్తుతం పురోగతి దశలో ఉన్నాయి. 2022వ సంవత్సరం చివరి నాటికి దీన్ని ప్రారంభించాలని యోచిస్తున్నారు.

పరివేష్ వ్యవస్థపై చర్చ అనంతరం, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా జీవనశైలిపై స్ఫూర్తిదాయకమైన చర్చాగోష్ఠి జరిగింది. శ్రీశ్రీ రవిశంకర్ ఆధ్వర్యంలో చర్చను నిర్వహించారు. గ్లాస్గోలో ప్రధాని మోదీ నిర్దేశించిన లైఫ్ అనే ఇతివృత్తంపై ఆయన ఈ సందర్భంగా ప్రసంగించారు. పర్యావరణ రక్షణపై భారతదేశం చేసే కృషి గుర్తింపును పొందిందని ఆయన పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని గిరిజను అనుసరించే జీవనశైలిని ఉదాహరణగా ఆయన ప్రస్తావించారు. గాలి, నీరులో ఎటువంటి కాలుష్యంలేని వారి జీవావరణ వ్యవస్థను పట్టణ జీవనశైలిలో కూడా పాటించాలని ఆయన అభిప్రాయపడ్డారు. పర్యావరణ పంచతత్వాన్ని కాపాడుకోవాలని సూచించారు. వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడానికి సహజ సూక్ష్మజీవులు, ఇతర జాతులను ఉపయోగించే ప్రకృతి వ్యవసాయం చేయాలనే భావన ఎంతో ప్రశంసనీయమని ఆయన అన్నారు.

పర్యావరణం, మనస్తత్వం ఎలా అనుసంధానంతో ఉన్నాయో రవిశంకర్ వివరించారు. ఎవరైనా ఒక వ్యక్తి ఉద్విగ్నతకు లోనైనప్పుడు, సామాజిక, లేదా భౌతిక వాతావరణంలో బాధ్యతాయుతంగా స్పందించే అవకాశం ఉండబోదన్నారు, మొక్కలు నాటడం, వ్యవసాయం చేయడం తదితర పనుల ద్వారా పర్యావరణం కోసం పనిచేయడం మనలో మానసిక ఒత్తిడిని తొలగిస్తుందని శ్రీశ్రీ రవిశంకర్ అన్నారు. పర్యావరణ రక్షణకు, మానసిక ఆరోగ్యం ఆరోగ్యం కాపాడుకోవడానికి ఈ చర్యలు అవసరమని ఆయన అన్నారు. నిరాశా నిస్పృహల్లో, బాధల్లో ఉన్న ప్రజలకు సహాయం చేయాలని, గతంలో సాధించిన విజయాలను ప్రతిబింబించేలా వ్యవహరించడమే ఇందుకు సరైన మార్గమని ఆయన అన్నారు. చిరునవ్వులు చిందిస్తూ ఆరోగ్యంగా జీవించడానికే ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన సూచించారు. సమావేశాన్ని ఉత్తేజపరిచేందుకు, ఆధ్యాత్మిక మేల్కొలుపు కోసం 20 నిమిషాల పాటు ఆహ్వానితులతో ధ్యానం చేయించారు.23న జరిగిన రెండవ చర్చాగోష్ఠిలో వాతావరణ మార్పులపై పోరాటం, లైఫ్ సెషన్ సారాంశంపై చర్చించారు. పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా జీవనశైలి (లైఫ్)ని పాటించే ఉద్యమంపై నీతి ఆయోగ్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సి.ఇ.ఒ.) పరమేశ్వరన్ అయ్యర్ ప్రసంగించారు. మిషన్ లైఫ్, దాని లక్ష్యాలు, ప్రభావాలు, మిషన్ లైఫ్‌ని జనోద్యవ ఎంగా మార్చడం ఎలా.. తదితర అంశాలను ఆయన వివరించారు. మిషన్ లైఫ్ అమలు ప్రక్రియను సులభతరం చేయడంలో కేంద్ర మరియు రాష్ట్ర మంత్రిత్వ శాఖలు, పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖలకు ఎంతో ముఖ్య పాత్ర ఉందని సి.ఇ.ఒ. అన్నారు. ఈజిప్టులో కాప్-27 పేరిట వాతావరణ సదస్సు జరగనున్న నేపథ్యంలో వాతావరణ మార్పులపై ఐక్యరాజ్య సమితి ఫ్రేంవర్క్ ఒడంబడిక (యు.ఎన్.ఎఫ్.సి.సి.సి.)కు సంబంధించిన రిజిస్ట్రీలో జాతీయ స్థాయిలో నిర్ణయించిన సేవలను (ఎన్.డి.సి.లను) నవీకరించడం ఒక ముఖ్యమైన దశ అని ఆయన అన్నారు. మన పర్యావరణాన్ని సంరక్షించడానికి వ్యక్తిగత స్థాయిలో, సమాజ స్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై మనం ఆలోచించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు రోజువారీ సాధారణ కార్యక్రమాలు దోహదపడతాయన్నారు.మన సంస్కృతీ సంప్రదాయాలకు సుస్థిరత ఎంతో ప్రధానమైనదని, భారతదేశం ప్రపంచాన్ని సుస్థిరత వైపుగా నడిపిస్తోందని పేర్కొన్నారు. మిషన్ లైఫ్ కింద ప్రజలను భూగోళ ప్రయోజనకారులుగా మార్చే చర్యలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, బుద్ధిహీనత, విధ్వంస యోచన మానుకొని, వనరులను బుద్ధిపూర్వకంగా నిర్మాణాత్మకంగా ఉపయోగించుకునే దిశగా మనం ముందడుగు వేయాలని అన్నారు. మిషన్ లైఫ్ అనే పథకం భారతదేశం నేతృత్వంలోని ప్రపంచ స్థాయి జనోద్యమం అని, ఈ పథకం కింద పర్యావరణాన్ని రక్షించడానికి ప్రపంచవ్యాప్తంగా సాధారణ సాపేక్ష చర్యలు తీసుకోవచ్చునని అన్నారు. అయితే, ఈ చర్యలు ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని మాత్రం సృష్టించకూడదని, ఉద్యోగాల సృష్టిని, వృద్ధిని ప్రోత్సహించేలా ఉండాలని అన్నారు.

ప్రస్తుతం అందుబాటులో ఉన్న సంస్థలను, వనరులను, రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలను మిషన్ లైఫ్ పథకం ప్రభావితం చేస్తుందని అయ్యర్ అన్నారు. దుకాణానికి, బజారుకు సరకుల కొనుగోలుకోసం వెళ్లినపుడు చేతి సంచీని వెంట తీసుకెళ్లడం, పళ్లతోమేటపుడు నీటి కుళాయిని నిలిపివేయడం, అవసరం లేనపుడు విద్యుత్ ఉపకరణాలను ఆఫ్ చేయడం, కాగితానికి ఇరువైపుల ప్రింటింగ్ చేయడం, వంటి సాధారణ జీవన చర్యల జాబితాను కూడా ఆయన తన ప్రసంగంలో ప్రస్తావించారు; భారతదేశ జనాభాలో మూడింట రెండు వంతుల మంది ప్రజలను 2022-28నుంచి భూగోళహితంగా మార్చడం, ఆ పథకాన్ని ప్రపంచ స్థాయి జనోద్యమంగా మార్చడానికి కనీసం 80 దేశాలతో భాగస్వామ్యంగా పనిచేయడం మిషన్ లైఫ్ పథకం ఆశయం. ప్రారంభంలో 6 ప్రాధాన్యతా వర్గాలలో 75 జీవన చర్యలపై మిషన్ లైఫ్ దృష్టి సారిస్తుందని చెప్పారు; ఎలక్ట్రానిక్ వ్యర్థాలు (ఇ-వ్యర్థాలు), ప్లాస్టిక్ వ్యర్థాలు, విద్యుత్ పొదుపు, నీటి ఆదా, రీసైక్లింగ్-పునర్వినియోగం, ఆహార వృధాను నివారించడం తదితర చర్యలను ఆయన సూచించారు. పై అంతస్తులకు వెళ్లేందుకు సాధ్యమైనంతవరకూ మెట్లను ఉపయోగించాలని, తక్కువ సంఖ్యలో పేపర్ ప్రింట్లు తీయాలని, ఎయిర్ కండీషనర్‌లను పొదుపుగా ఉపయోగించాలని సూచించారు. తమతమ నియోజకవర్గాల్లో లైఫ్ పథకాన్ని ప్రోత్సహించాలంటూ ఆయన మంత్రులను అభ్యర్థించారు. ఇతర వేదికలు, కార్యక్రమాలు, ప్రచారాలు, శిక్షణా కార్యక్రమాల సహాయంతో ఈ చర్యలు తీసుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాలతో సహా ఆన్‌లైన్ ద్వారా, ఇతర కమ్యూనికేషన్ మార్గాల ద్వారా పౌరులను భూగోళ హితంగా తీర్చిదిద్దాలని ఆయన మంత్రులను అభ్యర్థించారు. ప్రపంచ స్థాయి జనోద్యమంగా నిర్వహించే లైఫ్ పథకానికి భారతదేశ ప్రజలు నాయకత్వం వహిస్తారని ఆయన తన ప్రసంగం చివరిగా పేర్కొన్నారు, ఈ ఉద్యమంలో భాగంగా, వ్యక్తులు ఓఎఉ నీల పోర్టల్‌లో తమ రోజువారీ జీవిత చర్యలకు సంబంధించిన వీడియోలను అప్‌లోడ్ చేస్తారు. ప్రపంచానికి సుస్థిరతకు ప్రతిరూపంగా ఒక ప్రపంచ స్థాయి నమూనాగా లైఫ్ దృక్పథం రూపుదాల్చాలని ఆయన అన్నారు. "వాతావరణ మార్పులపై రాష్ట్ర కార్యాచరణ ప్రణాళికలను నవీకరించడం (ఎస్.ఎ.పి.సి.సి.), వాతావరణంలో కర్బన ఉద్గారాలను తగ్గించడం, వాతావరణ ప్రభావాలకు అనుగుణంగా జీవన శైలిని సవరించడం" తదితర అంశాలపై కూడా సమావేశంలో చర్చ జరిగింది.

వాతావరణ మార్పుల ప్రభావం ఉపశమనానికి, అనుసరణకు అవసరమైన విస్తృతమైన విధాన వ్యవస్థను వాతావరణ మార్పులపై రూపొందించిన జాతీయ కార్యాచరణ ప్రణాళిక (ఎన్.ఎ.పి.సి.సి.) అందిస్తుంది. తాను రూపొందించిన జాతీయ స్థాయి పథకాల ద్వారా వాతావరణ మార్పులకు అనుగుణ్యమైన కార్యక్రమాలను, కీలక లక్ష్యాలను సాధించడానికి బహుముఖ, దీర్ఘకాలిక, సమగ్ర వ్యూహాలను కూడా సూచిస్తుంది. ఎన్.ఎ.పి.సి.సి.కి అనుగుణంగా తమ కార్యాచరణ ప్రణాళికలను అభివృద్ధి చేసేలా రాష్ట్

వాణా ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి పువ్వాడ

- పలు అంశాలపై చర్చ
- సేవలను మరింత విస్తృతం చేయాలని ఆదేశం
- రవాణా శాఖ మంత్రిగా మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పుష్ప గుచ్చాలతో అభినందనలు తెలిపిన అధికారులు

ఖమ్మం, సెప్టెంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): హైదరాబాద్, ఖైరతాబాద్‌లోని రవాణా శాఖ సమావేశ మందిరంలో రవాణా శాఖ మరియు ఆర్టీసీ ఉన్నతాధికారులతో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

సోమవారం ఉదయం అధికారులతో సమావేశమైన మంత్రి పువ్వాడ పలు శాఖాపరమైన అంశాలపై చర్చించారు.

రవాణా శాఖలో అందిస్తున్న పౌర సేవలు, ఆన్లైన్ సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సేవలను మరింత విస్తృతం చెయ్యాలని, మరి కొన్ని సేవలను ఆన్లైన్ ద్వారా అందించేందుకు సాధ్యమయ్యే అవకాశాలను పరిశీలించాలని ఆదేశించారు.

ఆర్టీసీలో ప్రస్తుత బస్సులతో పాటు ఈవి బస్సులు, దినసరి ఆదాయం తదితర అంశాలపై చర్చించారు.

రవాణా శాఖ మంత్రి గా మూడేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్టీసీ ఎండి సజ్జనార్, ఇతర ఉన్నతాధికారులు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ తన ఃఽ2ః సభ్యుల కోసం ది బిగ్ బిలియన్ డేస్ పండుగ ఆనందాన్ని అందిస్తోంది

హైదరాబాద్, సెప్టెంబర్ 26: ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ యొక్క డిజిటల్ ఃఽ2ః మార్కెట్‌ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్, సెప్టెంబర్ 23 – సెప్టెంబర్ 30, 2022 మధ్య షెడ్యూల్ చేయబడింది. ప్రత్యేకమైన సేల్ ఈవెంట్ ద్వారా తన కిరానా సభ్యులకు ది బిగ్ బిలియన్ డేస్ (ఃఽఽఅ) పండుగ ఆనందాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది. మొత్తం 28 స్టోర్‌లు మరియు ఆన్‌లైన్ ఛానెల్‌లలో. 'ఎబబ రాంఒఇ ఐవంజీణవ రాజీఎ ఈజీతిశ్రీ' అనే ట్యాగ్‌లైన్‌తో, సేల్ ఈవెంట్ చిన్న రిటైలర్‌లు మరియు కిరానా సభ్యులకు ఃఽఽఅ ప్రయోజనాలను విస్తరించడం ద్వారా వారికి మరింత పొదుపు మరియు లాభాలను పెంచడానికి అవకాశం కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. దీని ద్వారా సభ్యులు దాని ఇఃజీబిఇఽ్వజూఽ్వతీజీబవ 'ఆబీఎటజీజీతీ రాటటవతీబ ంబీతీ రాఽ్వజీజీనిటజీతీఆజీజీఎ' ద్వారా చిత్రీకరించబడిన స్టేపుల్స్, మిఠాయిలు, పానీయాలు మరియు ఇతర వాటితో సహా అనేక ఉత్పత్తులు మరియు అనేక రకాలలో విస్తరించి ఉన్న అద్భుతమైన ఆఫర్‌లు సేల్‌ను మరింత గొప్పగా మరియు మరింత ఉత్సాహంగా చేయడానికి, ట్రైజ్ స్కీమ్ కూడా ఏర్పాటు చేయబడింది. ఎంపిక చేసిన సభ్యులతో క్విజ్ పోటీ మరియు లావాదేవీల సంఖ్య ఆధారంగా, 100 మందికి పైగా సభ్యులు కారు, ఐఫోన్, బంగారు నాణేలు మరియు వోచర్‌లు వంటి థ్రిల్లింగ్ బహుమతులను గెలుచుకునే అవకాశం ఉంటుంది..

సేల్‌ను ప్రారంభించిన సందర్భంగా ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ బిజినెస్ హెడ్ కోటేశ్వర్ ఎల్ ఎన్ మాట్లాడుతూ, "బిగ్ బిలియన్ డేస్ వినియోగదారులకు అద్భుతమైన ఆఫర్లు అందిస్తోంది. పండుగ సీజన్ కోసం మా కిరాణా సభ్యులు సన్నద్ధమవుతున్నందున వారి వృద్ధిని మరియు మరింత పెంచడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఈ చొరవ భారత్ యొక్క రిటైలర్లకు వారి కార్యకలాపాలు మరియు ప్రతిపాదనను బలోపేతం చేస్తూ వారికి ప్రయోజనాలు తీసుకురావడానికి మా నిబద్ధతకు ఇది ఒక అడుగు. వారు తమ వ్యాపారాన్ని పెంచుకోవడానికి , వ్యాపారాలను మరింత లాభదాయకంగా మార్చడానికి మేము మా ప్రయత్నాలను కొనసాగిస్తాము.

ఈవెంట్‌లో భాగంగా, ఫ్లాష్ సేల్, ధమాకా డీల్స్, క్యాట్ లెవల్ బాస్కెట్ ఆఫర్, బ్రాండ్ బిల్ బస్టర్స్ మొదలైన వాటి నుండి ఆకర్షణీయమైన ఆఫర్‌ల ద్వారా గణనీయమైన పొదుపులను ఆస్వాదించడానికి సభ్యులు వివిధ ఎంపికలను కలిగి ఉంటారు. ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ తన ఃఽ2ః సభ్యుల కోసం దీపావళి సేల్‌లో భాగంగా అద్భుతమైన ఆఫర్‌లు మరియు డీల్‌ల శ్రేణిని తీసుకురావడం ద్వారా ఃఽఽఅని మించి పండుగ ఆనందాన్ని పంచుతుంది..

ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ యొక్క బలమైన సాంకేతికత మరియు సప్లై చైన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఉపయోగించుకోవడం, ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ కిరణాలు మరియు ఓఓఇల వృద్ధికి మరియు మొత్తం పర్యావరణ వ్యవస్థ యొక్క సమిష్టి అభివృద్ధికి దోహదపడుతుంది.

ఘనంగా "చాకలి ఐలమ్మ" జన్మదిన వేడుకలు

ఖమ్మం, సెప్టెంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): టిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య హాజరయ్యారు. చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యువత విభాగం జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాటంలో "చాకలి ఐలమ్మ" చూపిన పోరాటపటిమ నేటి ప్రపంచానికి అవసరమని ఆయన అన్నారు. ఆమె ప్రదర్శించిన స్ఫూర్తిదాయకమైన పోరాటాలు ఎంతో మందిని ఉద్యమంలోకి నడిపించాయని, నాటి ఆమె తెగువ ఫలితంగానే సాయుధ పోరాటము ఉధృతంగా జరిగిందని చెప్పవచ్చని, చాకలి ఐలమ్మ లాంటి దీరవనిత ఆశయాలను మనం కొనసాగించాల్సిన అవసరం ఉందని, అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాల్సిన బాధ్యత కర్తవ్యం మన మీద ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమకారులు దోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు పాషా తదితరులు పాల్గొన్నారు.

వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు దొంగల అరెస్ట్

కుమ్రం భీం ఆసిఫాబాద్ , సెప్టెంబర్ 26: కుమ్రం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలో వరుస చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు దొంగలను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి 12 తులాల 38 గ్రాముల బంగారం, 5కిలోల వెండి, రూ.8500నగదు, బుల్లెట్ వాహన స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ వివరాలను వెల్లడించారు.మంచిర్యాల జిల్లా తాండూర్ మండలానికి చెందిన బండి నిలేష్, దుల రాజేశం, దుల నవీన్ వీరు ముగ్గురు మిత్రులు. గత కొన్ని నెలల నుంచి పలు బంగాం, కిరాణం దుకాణాల్లో చోరీలకు పాల్పడ్డారు. సోమవారం ఉదయం వాంకిడి ఎస్సై దీకొండ రమేష్ పోలీస్ సిబ్బందితో కలిసి లంజన్ వీరా చౌరస్తా సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా.. ఈ ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు.వారిని విచారించగా తమ నేరం ఒప్పుకున్నారని ఎస్పీ తెలిపారు. ముగ్గురు కలిసి రాత్రి పూట తాళాలు వేసి ఉన్న ఇండ్లు, షాపులే లక్ష్యంగా చోరీలకు పాల్పడేవారన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.కాగా, పండుగ వేళలో ఇంటి యజమానులు ఎవరైనా ఊరికి వెళ్తే..స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, ప్రతి దుకాణదారులు, ఇంటి యజమానులు సీసీ కెమెరాలు అమర్చుకోవాలన్నారు. ఎవరైనా అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలనీ ఎస్పీ సురేష్ కుమార్ ప్రజలకు సూచించారు.

సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఐలమ్మ 127 వ జయంతి వేడుకలు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం ఆధ్వర్యంలో వేములవాడలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు నేటితరం ప్రజలు, యువత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ముందుకు నడవాలని అన్నారు

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ నాయకులు జవ్వాజి విమల మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం ,రజాకార్లను ఎదిరించి పేద ప్రజల హక్కుల కోసం పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ గారు అని అన్నారు దొరల ఆగడాలు చూడలేక ప్రాణాలకు తెగించి పేద ప్రజలలో పోరాటాన్ని నింపి దొరలపై దండయాత్రిచేసి ఎదురు ఉండి నిలిచిన గొప్ప వ్యక్తి చాకలి ఐలమ్మ గారు ఆనాటి పోరాట ఫలితంగానే ఈనాటి పేద ప్రజలకు భూములు దక్కాయి అన్నారు నేటితరం ప్రజలు, యువత చాకలి ఐలమ్మ గారి పోరాట స్ఫూర్తిని తీసుకొని వారి ఆశయలను నెరవేర్చే విధంగా ముందుకు నడవాలని ఈ సందర్భంగా వారు యువతకు ప్రజలకు పిలుపునిచ్చారు

రాబోయే రోజుల ప్రజలందరినీ ఏకం చేసుకొనిప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు రూపొందించుకొని ముందుకు వెళ్తామని, ఈ ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ నాయకులు ఎగమంటి ఎల్లారెడ్డి, ఎరవేల్లి నాగరాజు,ముక్తికాంత అశోక్, మల్లారపు ప్రశాంత్, గురిజాల శ్రీధర్, నాయకులు రామంచ అశోక్, పర్శరాములు,బాబు తదితరులు పాల్గొన్నారు

జాతీయ స్థాయి ఫుట్ బాల్ చాంపియన్ షిప్ లో మైనార్టీ స్కూల్ విద్యార్థి ప్రతిభ

-సయ్యద్ అనస్ హుస్సేన్ ను అభినందించిన డిఎండబ్ల్యువో.. ఆర్ఎల్సీ

కరీంనగర్, సెప్టెంబర్ 26 (నేటినిజం ప్రతినిధి): మహారాష్ట్ర లోని వరద జిల్లా కేంద్రంలో నిర్వహించిన జాతీయ స్థాయి సబ్ జూనియర్ అండర్-14 ఫుట్ బాల్ చాంపియన్ షిప్ లో కరీంనగర్ మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థి సయ్యద్ అనస్ హుస్సేన్ తెలంగాణ రాష్ట్ర జట్టులో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి తెలంగాణ రాష్ట్రాన్ని జాతీయ స్థాయిలో మూడో స్థానంలో నిలిపారు. తెలంగాణ రాష్ట్రం లోని 204 మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్ల నుండి..కరీంనగర్ మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ స్కూల్లో 7వ తరగతి చదువుతున్న అనస్ హుస్సేన్ జాతీయస్థాయి ఫుట్ బాల్ టీంకు ఎంపికయ్యారు. ఈ జాతీయ స్థాయి ఫుట్ బాల్ చాంపియన్ షిప్ లో..14 రాష్ట్రాలు తలపడ్డాయి. తెలంగాణ రాష్ట్రం మూడో స్థానంలో నిలిచింది. తెలంగాణ టీం, ప్రత్యర్థి టీంతో తలపడ్డ ప్రతి మ్యాచ్ లో అనస్ హుస్సేన్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చడంపై కరీంనగర్ జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీపులి మధు సూధన్, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల మైనార్టీ విద్యా సంస్థల ఆర్ఎల్సీ బి. అంబేద్కర్, విజిలెన్స్ అధికారులు షౌకత్ అలీ, అక్రమ్ పాషా, ప్రిన్సిపాల్ మహేశ్, పిఈటి, ఉపాధ్యాయ బృందం అభినందించారు. మైనార్టీ విద్యా సంస్థల్లో చదువు, ఆరోగ్యం తో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నామని జాతీయ స్థాయిలో తమ జిల్లా విద్యార్థి అనస్ హుస్సేన్ ప్రతిభ కనబర్చడం హర్షణీయమని ఆర్ఎల్సీ అంబేద్కర్ పేర్కొన్నారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక 'బతుకమ్మ సర్పంచ్ ఉరి డి రాంరెడ్డి

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను గ్రామ ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని వేములవాడ అర్బన్ మండలం ఎంపీపీ బుర్ర వజ్రమ్మ బాబు అన్నారు .వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం సర్పంచ్ ఉరి డి రామిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రుద్రవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆవరణలో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బుర్ర వజ్రమ్మ బాబు జడ్పీటీసీ మ్యాకల రవి హాజరయ్యారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు నిదర్శనంగా భావించే బతుకమ్మ పండుగకు ఆడ బిడ్డల కోసం సీఎం కేసీఆర్ ప్రభుత్వ కానుకగా చీరలను అందిస్తున్నారన్నారు. ఈ బతుకమ్మ పండుగ పేద, ధనిక తేడా లేకుండా ఆడపడుచులందరూ కొత్త బట్టలు వేసుకుని ఆడుకోవాలనే గొప్ప సంకల్పంతో కేసీఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు చెప్పారు. అందరూ సంతోషంగా పండగ జరుపుకోవాలని ఎంపీపీ అన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గాలిపెల్లి సువర్ణ స్వామిగౌడ్ , ఉప సర్పంచ్ తాడెంశ్రీనివాస్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు , తెరాస గ్రామాధ్యక్షుడు హరికృష్ణ , టీఆర్ఎస్ నాయకులు మెడికల్ రాజిరెడ్డి ,కృష్ణమూర్తి ,తదితరులు పాల్గొన్నారు

జర్నలిస్ట్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన టీఎన్జీవో సంఘం

కరీంనగర్, సెప్టెంబర్ 26 (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జిల్లా శాఖ నూతన కార్యవర్గాన్ని టిఎన్జీవోల సంఘం సోమవారం ఘనంగా సత్కరించింది. టీఎన్జీవోల సంఘ భవనంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ జిల్లా శాఖ నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు తాడూరి కరుణాకర్ ,కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్ , ఉపాధ్యక్షుడు వి. విజయభాస్కర్ ,ఆర్గనైజింగ్ కార్యదర్శి లు అల్లా డిశ్రీనివాస్ ,టి వేణుగోపాల్ ,సహాయ కార్యదర్శులు మహమ్మద్ అసీద్ , దారం జగన్నాథ్ రెడ్డి, కోశాధికారి సందీప్ కుమార్ కార్యవర్గసభ్యుడు అనుగుల శ్రీనివాస్ రెడ్డి, అలాగే జాతీయ కౌన్సిల్ సభ్యులుగా నియమితులైన ఎల్లందల్ రవీందర్ లను ఘనంగా సత్కరించారు. టీఎన్జీవోల జిల్లా సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ టీఎన్జీవోల పోరాటంలో జర్నలిస్టుల భాగస్వామ్యం మర్చిపోలేనిదని ఈ సందర్భంగా గుర్తుచేశారు . ఉద్యోగ ,ఉపాధ్యాయుల ,కార్మిక వర్గ పోరాటలొ కరీంనగర్ జర్నలిస్టులు ముందు వరుసలో నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో సంఘం కార్యదర్శి దారం శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, రూరల్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి, కార్యదర్శి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీర వనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమిద్దాం

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): భూమి కోసం, భుక్తి కోసంవెట్టిచాకిరి విముక్తి కోసంనిజాంనిరంకుశ పాలన లో దోపిడీ వ్యతిరేకం గా ఐలమ్మ చూపిన చొరవ, ధైర్యసాహసాలను పూనుకొని మతోన్మాద ప్రజావ్యతిరేక విధానాలను పోరాడాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు గుండా థామస్ అన్నారు . సోమవారం వేములవాడ పట్టణంలో చాకలి ఐలమ్మ చౌరస్తా వద్దచాకలి ఐలమ్మ 127వ జయంతిని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండా థామస్ మాదిగ హాజరై ఆమె విగ్రహానికి కి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా థామస్ మాట్లాడుతూ భూమి కోసము భుక్తి కోసము వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం దొరలను నిజం సర్కారును ఎదిరించిన ధీర వనిత అని అన్నారు . అనంతరం గుండా థామస్ వీఆర్ఏలకు మద్దతు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వీఆర్ఏలు గత 64 రోజుల నుండిశాంతియుతంగా గాంధీజీ పద్ధతిలో నిరసన ధర్నాలు వ్యక్తం చేసిన ఆఖరికి ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా వారికి ఇచ్చిన మాటను నెరవేర్చమని నిరసన రూపముగా తెలియజేస్తున్న పట్టించుకోకుండా దొర అహంకార ధోరణి వహిస్తూ నిర్లక్ష్యం చేస్తున్నాడని, ఒకవేళ వారి డిమాండ్లు అమలు చేయకపోతే రానున్న రోజుల్లోకెసిఆర్ కు తగిన బుద్ధి చెబుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి ఆంజనేయులు దమ్మ అంజిబాబు, భగవాన్ రాజు తిరుపతి, రాజేందర్ ,మంజుల, స్రవంతి ,రజని, అరవిందు తదితరులు పాల్గొన్నారు

చాకలి ఐలమ్మ కి ఘన నివాళులు

ఖమ్మం, సెప్టెంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): వీరనారి చాకలి ఐలమ్మ 127వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని ధర్నా చౌక్ నందు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు..

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారని, తెలంగాణ ప్రభుత్వం ద్వారా చేపట్టే విధంగా ఆదేశించారని అన్నారు.

అందులో భాగంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలోని ధర్నా చౌక్ నందు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీర వనిత సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ ని అన్నారు.

భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక చాకలి ఐలమ్మ ని పేర్కొన్నారు.

చాకలి ఐలమ్మ 127వ జయంతి సందర్భంగా తెలంగాణ వీర వనితకి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు వారియర్, ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, టిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, కార్పొరేటర్లు, రజక సంఘ నాయకులు, టిఆర్ఎస్ పార్టీ నగర కమిటీ సభ్యులు, మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and own ed by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawa har nagar, Ashok na gar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74,Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Tela ³ngana. 'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com